జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 10 జనవరి 2025 | సంపుటి : 15 | సంచిక : 284 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# అధికారులదే బాధ్యత

- నేను ఊరుకొన్న.. ఆయన వదిలి పెట్టడు..
- సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు
- ముందు జాగ్రత్తలు తీసుకోరు.. ఘటన తర్వాత ఆగ్రహం వ్యక్తం చేస్తారు
- ఏ పార్టీ అధికారంలో ఉన్నా పాలకుల తీరే అంత
- తిరుపతి తొక్కిసలాట ఘటనలో ఆరుగురి మృతి
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా
- డీఎస్పీ అత్యుత్సాహం వల్లే ఘటన జరిగినట్లు ప్రాథమికంగా సీఎంకు నివేదిక
- తొక్కిసలాటలో ఐదుగురు, అస్వస్థతో మరొకరు మృతి
- మరో 48 మందికి గాయాలు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు
- తిరుమల దివ్య క్షేత్రమని.. దాని పవిత్రతను కాపాడుతాం



**తిరుపతి**

తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ చేసే సమయంలో పెద్ద ఎత్తున భక్తులు వస్తారని తెలిసినా ప్రభుత్వం కాని టీటీడీ అధికారులు ఆ మేరకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోలేదు. అందుకే టోకెన్ల జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మృతికి కారణమైందని చెప్పవచ్చు. మరో 48 మంది గాయపడ్డారు. సంఘటన జరిగిన తర్వాత అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు క్షతగాత్రులను పరామర్శించన తర్వాత అధికార పార్టీకి చెందిన పాలకులైతే అధికారులు, పోలీసులపై నెపం నెట్టేయడం, ప్రతిపక్ష పార్టీ నేతలైతే అధికార పార్టీ వైఫల్యం వల్లే దుర్ఘటన జరిగిందని పరస్పరం ఆరోపించడం సర్వసాధారణం. ఇలాంటి సంఘటనలు గతంలో ఎన్నో జరిగినా జాగ్రత్తలు తీసుకునే విషయంలో పాఠాలు మాత్రం నేర్చుకోవడం లేదు. ఫలితంగా దేవుడి మీద భక్తితో వచ్చిన కొందరి భక్తుల ప్రాణాలు మాత్రం గాలిలో కలిసిపోయాయి. నర్సీపట్నానికి చెందిన బుద్దేటి నాయుడుబాబు (51), విశాఖపట్నానికి చెందిన రజిని (47), - మిగతా3లో



## ఐటీ ప్రధాన కేంద్రంగా
# విశాఖపట్నం

- త్వరలో ఐటీ దిగ్గజ సంస్థలు.. విశాఖపట్నంకు రానున్నాయి
- ప్రపంచంలోనే విశాఖను గర్వ కారణమైన నగరంగా తయారు చేయాలని ముందుకు వెళుతోన్నాయి
- విశాఖపట్నం వేదికగా డిజిటల్ టెక్నాలజీ రాష్ట్ర స్థాయి సదస్సు జరుగుతోంది.
- సీఎం చంద్రబాబు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వస్తు బ్రాండ్ ఇమేజ్‌ను పెంచే విధంగా ముందుకు వెళ్తున్నారు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యలు

## మొన్న లడ్డు కల్తీ..
# నేడు తొక్కిసలాట



- గోవింద నామాలు పలికే చోట మృత్యుఘోష.. షర్మిల ఆగ్రహం
- లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా కనీస ఏర్పాట్లు చేయకపోవడం పాలన యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనం
- వైకుంఠ ద్వార దర్శనం కోసం వస్తే ఏకంగా వైకుంఠానికే పంపుతున్నారు
- తొక్కిసలాట ఘటనపై వెంటనే అత్యున్నత విచారణ జరిపించి బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**విజయవాడ**

తిరుపతి తొక్కిసలాట ఘటనపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం, టీటీడీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం వెళ్తే ఏకంగా వైకుంఠానికే పంపుతున్నారు అంటూ మండిపడ్డారు. గోవింద నామాలు ప్రతిధ్వనించాల్సిన చోట - మిగతా3లో



## రూ.1,033 కోట్లతో
# శబరిమల అభివృద్ధి

- మాస్టర్ ప్లాన్‌కు కేరళ మంత్రివర్గం ఆమోదం
- సన్నిధానం, పంపా, ట్రెక్ రూట్ వంటి కీలక ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి బ్లూప్రింట్
- మొత్తం రూ.778.17 కోట్ల వ్యయంతో సన్నిధానం ప్రాంతాన్ని మూడు దశల్లో అభివృద్ధి
- 2034-39 మధ్య చేపట్టనున్న మూడో దశ పనులకు రూ.77.68 కోట్లు
- అటవీ మార్గంలో ప్రయాణించే యాత్రికుల సురక్షితం, సౌకర్యం కోసం వాహన రూట్ లేఅవుట్ ప్లాన్

# టీటీడీలో ప్రక్షాళన జరగాల్సి ఉంది

- వారిద్దరిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫైర్
- బాధ్యతలు నిర్వర్తించడంలో టీటీడీ ఈవో శ్యామలరావు, జేఈవో వెంకయ్య చౌదరి విఫలమయ్యారు
- అధికారులు చేసిన తప్పిదానికి ప్రభుత్వం నిందలు మోస్తోంది
- రద్దీని అదుపు చేయడంలో పోలీసులు విఫలమయ్యారు



**తిరుపతి**

తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. ఆ క్రమంలో టీటీడీ ఈవో శ్యామలరావుతోపాటు జేఈవో వెంకయ్య చౌదరిపై మండిపడ్డారు. బాధ్యతలు నిర్వర్తించడంలో టీటీడీ ఈవో శ్యామలరావు, జేఈవో వెంకయ్య చౌదరి విఫలమయ్యారన్నారు. ఈ ఘటనను బాధ్యతగా తీసుకోవాలని.. వారిద్దరికి ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సూచించారు. అధికారులు చేసిన తప్పిదానికి ప్రభుత్వం నిందలు మోస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీలో ప్రక్షాళన జరగాల్సి ఉందన్నారు. ఈ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి ఇళ్లకు వెళ్లి.. క్షమాపణ చెప్పాలని టీటీడీ పాలకమండలిలోని సభ్యులకు పవన్ కల్యాణ్ సూచించారు. - మిగతా3లో

## ప్రవాసీ భారతీయ
# టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్

- ఎన్నారైల కోసం ప్రత్యేక టూరిస్ట్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ
- అత్యంత నైపుణ్యం కలిగిన దేశం
- విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు
- 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు.
- తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం

# హస్తిన పీఠం కోసం .. బీజేపీ స్కెచ్

- ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పాలనకు చరమ గీతం పాడాలని బీజేపీ కృత నిశ్చయంతో ఉంది
- ఆ క్రమంలో బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది
- ఢిల్లీలో బీజేపీ అధికారానికి దూరమై రెండు దశాబ్దాలు దాటింది
- నాటి నుంచి ఢిల్లీలో అధికారం అందుకోవాలని ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు



# హస్తిన పీఠం కోసం .. బీజేపీ స్కెచ్

ంంంంన్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పాలనకు చరమ గీతం పాడాలని బీజేపీ కృత నిశ్చయంతో ఉంది. ఆ క్రమంలో బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా పార్టీ సందేశాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకు వెళ్లాలని నిర్ణయించింది. దీంతో ఈ రోజు.. అంటే గురువారం సాయంత్రం 4.00 గంటలకు ఢిల్లీ ఎన్నికల కోసం.. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులతో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశమయ్యారు. పార్టీ గెలుపు వ్యూహాలపై వారితో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ సందర్భంగా చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, సునీల్ బన్సాల్ సహా ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు.

ఢిల్లీలో బీజేపీ అధికారానికి దూరమై రెండు దశాబ్దాలు దాటింది. నాటి నుంచి ఢిల్లీలో అధికారం అందుకోవాలని ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ఢిల్లీలో బీజేపీ అధికార పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకొంది. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకొంది. ఇప్పటికే వరుసగా రెండు సార్లు అధికారాన్ని అందుకొన్న ఆప్.. మరో సారి అంటే ముచ్చటగా మూడో సారి అధికారాన్ని అందుకోవాలని ఓ ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. అందుకోసం ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన పరివారంతో తనదైన శైలిలో ఆయన ముందుకు వెళ్తున్నారు. అదీకాక.. ఢిల్లీ మద్యం కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో ఆప్ నేతలు మనీష్ సిసోడియా, అరవింద్ కేజ్రీవాల్ తదితరులను వరుసగా ఈడీ అరెస్ట్ చేసింది. దీంతో మనీష్ సిసోడియా అరెస్ట్ అయిన వెంటనే తన ఢిల్లీ డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేశారు. కానీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మాత్రం తన పదవికి రాజీనామా చేయలేదు. ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్



రాజీనామా చేయాలంటూ బీజేపీ గట్టిగా డిమాండ్ చేసింది. కానీ ఆయన తన సీఎం పదవికి మాత్రం రాజీనామా చేయలేదు. కేజ్రీవాల్‌కు కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ కేబినెట్‌లోని మంత్రి అతిషిని ఏకగ్రీవంగా ఆప్ ఎమ్మెల్యేలు ఎన్నుకొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి.. ముఖ్యమంత్రిగా మరోసారి తాను బాధ్యతలు చేపట్టడం ద్వారా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తన నిర్దోషత్వాన్ని నిరూపించుకొంటానని కేజ్రీవాల్.. తన రాజీనామా చేసే సమయంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. అలా మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకొంటానని ఆయన స్పష్టం చేశారు. అలాంటి వేళ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మరోవైపు ఈ ఎన్నికల్లో ఎలాగైన గెలిచి.. అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలని బీజేపీ పకడ్బందీగా వ్యూహ రచన చేస్తోంది. గతేడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఢిల్లీలోని మొత్తం 7 లోక్‌సభ స్థానాలను బీజేపీ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. మరి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి ఢిల్లీ ఓటరు పట్టం కట్టనున్నాడు అనేది తెలియాలంటే మాత్రం ఫిబ్రవరి 8వ తేదీ వరకు ఆగాల్సి ఉందన్నది సుస్పష్టం. నూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో ఫిబ్రవరి 5వ తేదీన జరగనున్నాయి. ఫిబ్రవరి 8వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి.

# ప్రవాసీ భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్

**భువనేశ్వర్ జనవరి 9 :** విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది.ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు.

18వ ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ సహా అతిథులు ఉండగా.. తొలి స్వాగత గీతం 'బసుధైవ కుటుంబం'ను ప్రదర్శించారు. అనంతరం విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా హాజరైన ఎన్నారైలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విదేశాంగ మంత్రి ప్రసంగం అనంతరం ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రావడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సదస్సులో రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షురాలు క్రిస్టీన్ కార్లా కంగాలూ ప్రవాస సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

**ప్రవాసీ భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్**

ఈరోజు ఉదయం 10.45 గంటల ప్రాంతంలో ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించగా, తర్వాత ప్రవాసీ భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు ఆయన పచ్చజెండా ఊపి రిమోట్‌గా ప్రారంభించారు. తరువాత %చీ=×%లను ఉద్దేశించి, %ూవీ% మోదీ ఇలా అన్నారు. "మిత్రులారా, మేము మీ సౌలభ్యం, సౌకర్యానికి చాలా ప్రాముఖ్యతనిస్తాము. మీ భద్రత, శ్రేయస్సు మా మొదటి ప్రాధాన్యత. మన విదేశీ భారతీయులు ఎక్కడ ఉన్నా, సంక్షోభ సమయాల్లో వారికి సహాయం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాము. నేటి భారత విదేశాంగ విధానానికి మార్గదర్శక సూత్రాలలో ఇదీ కూడా ఒకటని పేర్కొన్నారు.

**అత్యంత నైపుణ్యం కలిగిన దేశం**



రాబోయే అనేక దశాబ్దాల వరకు, భారతదేశం ప్రపంచంలోనే అత్యంత యువ, అత్యంత నైపుణ్యం కలిగిన జనాభా కలిగిన దేశంగా ఉంటుంది. నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల కోసం ప్రపంచ డిమాండ్‌ను భారత్ తీరుస్తుంది. నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల కోసం ప్రపంచ డిమాండ్‌ను తీర్చగల సామర్థ్యం భారతదేశానికి ఉందనే విషయాన్ని కూడా ప్రధాని చెప్పారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రధాని మోదీ నిన్ననే భువనేశ్వర్ చేరుకున్నారు. ఈసారి ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ఒడిశా రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో జనవరి 8 నుంచి 10 వరకు భువనేశ్వర్‌లో నిర్వహిస్తున్నారు.

**మీ వల్ల నేను..**

"మీ అందరినీ కలవడం నాకు చాలా ఆనందంగా ఉంది. మీ అందరి నుంచి నేను పొందిన ప్రేమ, ఆశీర్వాదాలను నేను ఎప్పటికీ మరచిపోలేను. ఈ రోజు నేను మీ అందరికీ కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. ఎందుకంటే మీ వల్ల నేను తల ఎత్తుకునే అవకాశం వచ్చింది. గత 10 సంవత్సరాలలో, నేను చాలా మంది ప్రపంచ నాయకులను కలుసుకున్నాను. వారందరూ తమ తమ దేశాల్లోని భారతీయ ప్రవాసులను అభినందిస్తున్నారు. దీని వెనుక పెద్ద కారణం మీ సామాజిక విలువలు." - ప్రధాని మోదీ

**ఈ ట్రైన్ సామర్థ్యం**

ప్రవాసుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ రైలు 'ప్రవాసీ తీర్థ దర్శన్ స్కీమ్'లో భాగం. ఇది విదేశాంగ మంత్రిత్వ శాఖ, ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ సహకారంతో రూపొందించబడింది. ఈ రైలు భారతదేశంలోని ప్రధాన పర్యాటక, మతపరమైన ప్రదేశాలతో సహా పలు గమ్యస్థానాలను సందర్శిస్తుంది. జనవరి 9, 1915న మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికా నుంచి భారతదేశానికి తిరిగి వచ్చిన జ్ఞాపకార్థం జనవరి 9న దీనిని ప్రారంభించారు. ఇది %చీ=×%ల కోసం ప్రత్యేక పర్యాటక రైలు. ఇది ఢిల్లీలోని నిజాముద్దీన్ నుంచి బయలుదేరి మూడు వారాల పాటు అనేక పర్యాటక, మతపరమైన ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలను సందర్శిస్తుంది. దీని సామర్థ్యం 156 మంది ప్రయాణికులు.

# రెండు రోజుల్లో రూ.71 వేల కోట్ల లాభం

**ముంబై :** దేశంలోని అతిపెద్ద కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు మరోసారి ఊపందుకున్నాయి. గత రెండు రోజుల్లో కంపెనీ షేర్లు 4 శాతానికి పైగా ఎగిశాయి. కంపెనీకి చెందిన 36 లక్షల మంది వాటాదారులు భారీ లాభాలను ఆర్జించారు. రెండు రోజుల్లో కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.71 వేల కోట్లు పెరిగింది. ఆ తర్వాత దేశంలోనే అతిపెద్ద కంపెనీ మార్కెట్ క్యాప్ మరోసారి రూ.17 లక్షల కోట్లు దాటింది. గతేడాది కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు ప్రతికూల రాబడులను అందించాయి. ఇన్వెస్టర్లకు కంపెనీ షేర్లు నష్టాలను కలిగించడం కొన్నాళ్ల తర్వాత కనిపించింది. స్టాక్ మార్కెట్‌లో కంపెనీ గణాంకాలు ఎలా కనిపిస్తున్నాయో చూద్దాం.ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు వరుసగా రెండో రోజు కూడా పెరిగాయి. అది కూడా ట్రేడింగ్ రోజులో సెన్సెక్స్, నిఫ్టీలు పూర్తి ఒత్తిడిలో ఉన్నప్పుడు కూడా రిలయెన్స్ షేర్లు లాభాలను చూశాయి. స్టాక్ మార్కెట్ ముగిసిన తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 1.70 శాతం లాభంతో రూ.1,262 వద్ద ముగిశాయి. ట్రేడింగ్ సెషన్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు కూడా రూ.1,270.70 వద్ద గరిష్ట స్థాయికి చేరాయి. అయితే, కంపెనీ షేర్లు ఒక రోజు ముందు రూ.1,240.90 వద్ద ముగియగా, బుధవారం రూ.1,251.20 వద్ద పెరుగుదలతో ప్రారంభమయ్యాయి. ముగింపు ధరను బట్టి లెక్కిస్తే, రెండు రోజుల్లో రిలయన్స్




ఇండస్ట్రీస్ షేర్లలో 3.59 శాతం పెరుగుదల కనిపించింది. బుధవారం గరిష్ఠ స్థాయి నుంచి లెక్కిస్తే, రెండు రోజుల్లో కంపెనీ షేర్లు 4.30 శాతం వరకు పెరిగాయి. సోమవారం కంపెనీ షేర్లు రూ.1,218.20 వద్ద ముగియగా, బుధవారం కంపెనీ షేర్లు రూ.1,270.70కి చేరాయి. ఈ కాలంలో కంపెనీ షేర్లలో రూ.52.5 పెరుగుదల కనిపించింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రాబోయే రోజుల్లో కంపెనీ షేర్లు మరింత పెరిగే అవకాశం ఉంది. కంపెనీ షేరు మాత్రం 52 వారాల గరిష్ఠ స్థాయి కంటే 21.56 శాతం దిగువన ట్రేడవుతోంది. అంటే కంపెనీ షేర్లు ఇప్పటికీ రికార్డు స్థాయి కంటే రూ.346.95 దిగువన ట్రేడవుతున్నాయి. జూలై 8న కంపెనీ షేర్లు 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.1,608.95కి చేరాయి. కాగా డిసెంబర్ 20న కంపెనీ షేర్లు 52 వారాల కనిష్ట స్థాయి రూ.1,202.10కి చేరాయి. కొన్నాళ్ల తర్వాత, గతేడాది కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు ప్రతికూల రాబడులను అందించాయి. రెండు రోజుల్లో కంపెనీ మార్కెట్ క్యాప్ భారీగా లాభపడింది. డేటా ప్రకారం, సోమవారం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.16,48,448.55 కోట్లు. రెండు రోజుల్లో రూ.17,19,490.70 కోట్లకు పెరిగింది. అంటే రెండు రోజుల్లో ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాప్ రూ.71,042.15 కోట్లు పెరిగింది. అయితే, 52 వారాల గరిష్ట సమయంలో కంపెనీ మార్కెట్ క్యాప్ రికార్డు స్థాయి రూ.21,77,205.13 కోట్లకు చేరుకుంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.4,57,714.43 కోట్లుగా ఉంది.

## రూ.1,033 కోట్లతో శబరిమల అభివృద్ధి



**తిరువనంతపురం:** కేరళలోని ప్రసిద్ధ శబరిమలను రూ.1,033.62 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. దీనికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ఆ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. సన్నిధానం, పంపా, ట్రెక్ రూట్ వంటి కీలక ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి బ్లూప్రింట్ రూపొందించారు. మొత్తం రూ.778.17 కోట్ల వ్యయంతో సన్నిధానం ప్రాంతాన్ని మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నారు. మొదటి దశ పనులకు రూ. 600.47 కోట్లు, 2028-2033 మధ్య చేపట్టనున్న రెండో దశ పనులకు రూ. 100.02 కోట్లు, 2034-39 మధ్య చేపట్టనున్న మూడో దశ పనులకు రూ.77.68 కోట్లు కేటాయించనున్నారు. కాగా, అయ్యప్ప స్వామి సన్నిధానం ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాముఖ్యతకు భంగం కలుగకుండా లేఅవుట్ ప్లాన్ రూపొందించినట్లు కేరళ ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రాంతాన్ని ఎనిమిది జోన్‌లుగా విభజించినట్లు పేర్కొంది. మకరవిళక్కు (మరక జ్యోతి) దృశ్యాలు కనిపించేలా, భక్తుల రద్దీని నియంత్రించేలా రెండు ఓపెన్ ప్లాజాలు నిర్మించనున్నట్లు వెల్లడించింది. మరోవైపు అటవీ మార్గంలో ప్రయాణించే యాత్రికుల సురక్షితం, సౌకర్యం కోసం వాహన రూట్ లేఅవుట్ ప్లాన్‌ను రూపొందించారు. ఈ మార్గంలో షెల్టర్లు, విశ్రాంతి భవనాలు నిర్మిస్తారు. రోడ్డుకు రెండు వైపులా అత్యవసర వాహన లేన్, పర్యావరణ పునరుద్ధరణ కోసం బఫర్ జోన్‌లతో ప్రణాళికలు సిద్ధం చేశారు. రూ. 47.97 కోట్ల వ్యయంతో ట్రెక్ రూట్ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. తొలి దశ పనులకు రూ.32.88 కోట్లు, రెండో దశ పనులకు రూ.15.50 కోట్లు కేటాయించనున్నారు. కాగా, పంపా అభివృద్ధికి రూ.207.48 కోట్లు ఖర్చువుతుందని అంచనా వేశారు. మొదటి దశకు రూ. 184.75 కోట్లు, 2028-33 మధ్య రెండో దశ పనులకు రూ.22.73 కోట్లు కేటాయిస్తారు. శబరిమల మాస్టార్ ప్లాన్ ప్రకారం పంపా, ట్రెక్ రూట్ అభివృద్ధికి కలిపి మొత్తం రూ. 255.45 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు.

## ఢిల్లీలోని సీఎం బంగ్లాపై రాజకీయం

**న్యూఢిల్లీ :** ప్రస్తుతం ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం దగ్గర హైడ్రామా కొనసాగుతోంది. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పుడు నెల రోజుల కంటే తక్కువ సమయం ఉంది. మరోవైపు ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం కొనసాగుతోంది. ఢిల్లీ ఎన్నికల్లో గెలవడానికి బీజేపీ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ సీఎం అధికారిక బంగ్లాను విలాసవంతంగా అప్‌గ్రేడ్ చేయడానికి ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తున్నారని బీజేపీ ఆరోపణలకు గుప్పిస్తుంది. ఈ సందర్భంలో ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ మీడియా ప్రతినిధులతో కలిసి బంగ్లా వద్దకు చేరుకుని, 'మేము నిజం చూపిస్తాం' అని అన్నారు. అయితే, శాంతిభద్రతల సమస్యల కారణంగా పోలీసులు వారిని ఆపారు. పోలీసులు తమను ఎందుకు ఆపుతున్నారని అడుగుతూ ఆప్ నాయకులు ఆందోళనకు దిగారు. ఢిల్లీ సీఎం బంగ్లాలో బంగారు టాయిలెట్, స్విమ్మింగ్ పూల్, మినీబార్ ఉన్నాయని బిజెపి ఆరోపిస్తుంది. అంతకుముందు మంగళవారం ఢిల్లీ సీఎం అతీషి తనకు సీఎం బంగ్లాను లాక్కున్నారని ఆరోపించారు. అయితే ముఖ్యమంత్రులకు బంగ్లాలు ఎలా కేటాయిస్తారో తెలుసా?ఆప్ నేతలు సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ బుధవారం ఉదయం సీఎం నివాసానికి చేరుకున్నారు. పోలీసులు వారిని ఎక్కడ అడ్డుకున్నారు. సాక్షాత్తూ సీఎం నివాసాన్ని శీష్ మహల్ అని, సీఎం నివాసంలో బంగారంతో తయారు చేసిన టాయిలెట్, బార్, స్విమ్మింగ్ పూల్ ఉన్నాయని ఆరోపణలను బట్టబయలు చేసేందుకు ఆప్ పార్టీ నేతలు సీఎం సభకు వెళ్లారు. పోలీసులు అడ్డుకోవడంతో ఆప్ నేతలు సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ సీఎం నివాసం ఎదుట నిరసనకు దిగారు. రెండోసారి కూడా తనకు సీఎం నివాసం ఇవ్వలేదని, తనను నివాసం నుంచి గెంటేశారని గతంలో సీఎం అతిషి పేర్కొన్నారురాజధాని ఢిల్లీలో పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పిడబ్ల్యుడి) ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో సహా మంత్రులందరికీ బంగ్లాలను కేటాయిస్తుంది. అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా తర్వాత అతిషి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పిడబ్ల్యుడి) వారికి సివిల్ లైన్స్, 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న ముఖ్యమంత్రి నివాసాన్ని కేటాయించింది. అయితే ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి నివాసం ఆమ్ ఆద్మీ పార్టీ, భారతీయ జనతా పార్టీల మధ్య రాజకీయ సమస్యగా మారింది. దీనికి సంబంధించి రెండు పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి. సీఎం అతిశికి రెండుసార్లు సీఎం నివాసం కేటాయించినా తీసుకోలేదని బీజేపీ ఆరోపించింది.అన్ని రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి, మంత్రుల నివాసాల కేటాయింపు కోసం శాఖలు ఉన్నాయి. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌తో సహా అనేక రాష్ట్రాల్లో. ఇది రాష్ట్ర రెవెన్యూ శాఖ బాధ్యత. ముఖ్యమంత్రి, మంత్రుల నివాసాలను కేటాయించేది రాష్ట్ర రెవెన్యూ శాఖ ..

## శివంగిలా...సుశీలా

జైపూర్ : శివంగిలాగా బౌలింగ్ చేసే ఆ బాలిక పేరు సుశీలా మీనా ఈమె టాలెంట్ ను సోషల్ మీడియా వేదికగా దిగ్గజ ఇండియన్ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ వెలుగులోకి తెచ్చాడు. దీంతో ఆనాటి నుంచి సుశీలా మీనా సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ అయింది. ఈమె గురించి చాలామంది ఆరా తీయడం మొదలుపెట్టారు. అలా ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. సుశీలా మీనా రాజస్థాన్ రాష్ట్రంలో పేద కుటుంబంలో జన్మించింది. అయినప్పటికీ క్రికెట్ మీద ఆమెకు విపరీతమైన ఇష్టం. అందువల్లే అవకాశం వచ్చిన ప్రతి సందర్భంలో తన టాలెంట్ ను నిరూపించుకుంది. అయితే ఆ అమ్మాయి చేస్తున్న బౌలింగ్ సచిన్ టెండూల్కర్ కు ఆసక్తి కలిగించింది. అందువల్లే ఆమె బౌలింగ్ చేస్తున్న వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నాడు. అది కాస్త మిలియన్ వ్యూస్ సొంతం చేసుకు. దీంతో ఒక్కసారిగా ఆమె గురించి దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. ఈక్రమంలో కేంద్ర క్రీడల శాఖ మంత్రి రాజవర్ధన్ సింగ్ రాథోడ్ ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలో పర్యటించారు. ఆ సమయంలో సుశీల తో సరదాగా క్రికెట్ ఆడారు. సుశీల వేసిన ఒక బంతి రాజ వర్ధన్ సింగ్ రాథోడ్ బ్యాట్ మధ్యలో నుంచి వెళ్లి వికెట్లను పడగొట్టింది. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో పెను సంచలనంగా మారింది.సుశీలలో ఉన్న ప్రతిను చూసిన రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్( ఆమెకు ట్రైనింగ్ ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. దీనికి సంబంధించి అయ్యే ఖర్చును మొత్తం రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ భరిస్తోంది. సుశీలలో అద్భుతమైన ప్రతిభ ఉందని.. ఆ ప్రతిభకు సరైన శిక్షణ తోడైతే ఆమె అద్భుతంగా రాణిస్తుందని మాజీ క్రికెటర్లు వ్యాఖ్యానిస్తున్నారు. " సుశీల వయసు చిన్నదే. అయినప్పటికీ ఆమె బౌలింగ్ వేసే విధానం అద్భుతం. అందువల్లే సచిన్ టెండూల్కర్ మనసును చూరగొన్నది. తన ఏకంగా ఆమె వీడియోను తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆమె బౌలింగ్ వేసే విధానం ఎంత నచ్చితే సచిన్ ఆ పని చేశారో అర్థం చేసుకోవచ్చు. సుశీలకు ఇదేవిధంగా ట్రైనింగ్ ఇస్తే ఆమె భవిష్యత్ కాలంలో టీమిండియా మహిళల జట్టును కచ్చితంగా లీడ్ చేయగలుగుతుంది. ఎందుకంటే ఆమె మట్టిలో పుట్టిన మాణిక్యం. కచ్చితంగా క్రికెట్ కు సరికొత్త సొబగులు అద్దుతుంది. ఇందులో ఏమాత్రం అనుమానం లేదని" మాజీ క్రికెటర్లు వ్యాఖ్యానిస్తున్నారు.రాజస్థాన్ బాలిక సుశీల మీనా.. అచ్చం జహీర్ ఖాన్ మాదిరిగా బౌలింగ్ వేస్తూ అదరగొడుతోంది. గతంలో ఈమె టాలెంట్ ను సచిన్ బయటపెట్టాడు. తాజాగా ఈ బాలిక బౌలింగ్లో కేంద్రమంత్రి రాజ్య వర్ధన్ సింగ్ రాథోడ్ ను క్లీన్ బౌల్డ్ చేసింది.

## సంపాదకీయం

# ట్రూడో స్వయంకృతాపరాధములు

అతడు పది సంవత్సరాల క్రితం లిబరల్ పార్టీకి అనూహ్య విజయం చేపట్టిన నేతగా నీరాజనాలు అందుకున్నాడు. ఇప్పుడు అతని ఉనికి పార్టీని పాతాళానికి దించుతుందంటూ అదే పార్టీ నేతలు తూర్పారపడుతున్నారు. అతడే కెనడా ప్రధాని, 53 సంవత్సరాల జస్టిన్ ట్రూడో. ఇంటా బయటా తలెత్తిన పరిస్థితి కారణంగా ఉక్కిరి బిక్కిరితో పార్టీ, ప్రభుత్వ పదవి నుంచి తప్పుకొంటూ సోమవారం నాడు ఆకస్మికంగా రాజీనామా ప్రకటన చేశాడు. ఈ నెల 27న ప్రారంభం కావాల్సిన పార్లమెంటు సమావేశాలను మార్చి 24 వరకు సస్పెండ్ చేశారు. వెంటనే పార్లమెంటును రద్దు చేసి ఎన్నికలు జరపాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది. పార్లమెంట్ ప్రారంభం కాగానే ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం పెడతామని మూడు ప్రధాన పార్టీలు ప్రకటించాయి. అదే జరిగితే ప్రభుత్వ పతనం ఖాయం. ట్రూడో ప్రకటన వెలువడిన వెంటనే డోనాల్డ్ ట్రంప్ స్పందించాడు. అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా విలీనం కావటం మంచిదని గతంలో చేసిన ప్రకటనను పునరుద్ఘాటించాడు. అది అందరికీ మంచిదన్నాడు. రష్యా, చైనాల నుంచి పోటీని ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదన్నాడు. ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని ఎన్నుకొనేంత వరకు ట్రూడో పదవుల్లో కానసాగుతాడు. వారం రోజుల్లో కొత్త నేతను ఎంపిక చేస్తామని లిబరల్ పార్టీ ప్రకటించింది. పార్టీలో తలెత్తిన కుమ్ములాటల కారణంగా పలుకుబడి పాతాళానికి పడిపోవటం, ఆర్థిక మంత్రి రాజీనామా, ఆర్థిక అనిశ్చితి, వాణిజ్య యుద్ధానికి డోనాల్డ్ ట్రంప్ ప్రకటన తదితర అనేక కారణాలతో ట్రూడో రాజీనామా ప్రకటన చేశాడు. పార్టీలో అంతర్గత పోరు కారణంగా వచ్చే ఎన్నికల్లో పార్టీని విజయ పథాన నడిపించటానికి తాను తగిన వాడిని కాదని, ఈ అంశంతో పాటు ప్రభుత్వంలో సంక్షోభం రాజీనామాకు కారణాలని ఆ సందర్భంగా చెప్పుకున్నాడు. రాజీనామా చేయటానికి ముందు అనేక మంది స్వంత పార్టీ ఎంపీలు గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ట్రూడో ఏ మాత్రం కొనసాగినా వచ్చే ఎన్నికల్లో ఓడిపోవటం ఖాయమని అనేక సర్వేలు వెల్లడించాయి. గడచిన రెండు ఎన్నికల్లోనూ లిబరల్ పార్టీ తక్కువ శాతం ఓట్లతో ఎక్కువ సీట్లు తెచ్చుకొని మైనారిటీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. న్యూ డెమొక్రటిక్ పార్టీ (ఎన్‌డిపి)కి 17.82 శాతం ఓట్లు 25 సీట్లు వచ్చాయి. ఈ పార్టీ మద్దతుతో ట్రూడో నెట్టుకొచ్చాడు.

గతేడాది సెప్టెంబరులో న్యూ డెమొక్రటిక్ పార్టీ మద్దతు ఉపసంహరించుకోవటంతో అస్థిర పరిస్థితి ఏర్పడింది. 2025 అక్టోబరు వరకు పార్లమెంటు వ్యవధి ఉన్నప్పటికీ ఏ క్షణంలోనైనా పార్లమెంటు రద్దు, మధ్యంతర ఎన్నికలు రావచ్చని భావించారు. అయితే సమస్యను బట్టి తాము మద్దతు లేదా వ్యతిరేకించటం చేస్తామని ఎన్‌డిపి ప్రకటించటంతో ప్రభుత్వం ఊపిరి పీల్చుకుంది. అయితే డిసెంబరు 16న ఉప ప్రధాని, ఆర్థిక మంత్రి క్రిస్టియా ఫ్రీలాండ్ రాజీనామాతో పాలక పార్టీలో లుకలుకలు తీవ్రమయ్యాయని చెప్పవచ్చు. పెరుగుతున్న ధరలు రోజువారీ జీవనాన్ని ప్రభావితం చేస్తున్నాయని రెండు సంవత్సరాల క్రితం 33 శాతం మంది కెనడా పౌరులు చెబితే 2024లో 45 శాతానికి పెరిగినట్లు సామాజిక సర్వే వెల్లడించింది. ఇళ్ల అద్దెలు భరించలేకుండా ఉన్నామని 38 శాతం చెప్పారు. 2021 నుంచి ధరల ద్రవ్యోల్బణం పెరుగుదల వలన ప్రతి ఐదుగురిలో ఒకరు సామాజిక సంస్థల నుంచి తక్కువగానో ఎక్కువగానో ఆహారాన్ని పొందినట్లు చెప్పారు. ఆర్థిక సమస్యలతో స్వల్పంగా లేదా తీవ్రంగా మానసిక ఒత్తిడికి గురైనట్లు 35 శాతం చెప్పారు. తక్కువ ఆదాయం వచ్చే వారిలో ఇలాంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అద్దె ఇళ్లలో ఉండే వారిలో జీవన సంతృప్తి చాలా తక్కువగా ఉంది. వయసు మీరిన వారి కంటే యువత ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తేలింది. 25-44 సంవత్సరాల వయస్సులో ఉన్నవారిలో 55 శాతం మంది ధరల పెరుగుదల గురించి ఆందోళన వెల్లడించారు. వృద్ధులలో 28 శాతం ఉన్నారు. ఫుడ్ బ్యాంకులు, సామాజిక సంస్థల నుంచి ఆహారాన్ని పొందుతున్నవారు యువకులలో 46-47 శాతం ఉండగా వృద్ధులలో 27-28 శాతం ఉన్నారు. పిల్లలపై ధరల పెరుగుదల ప్రతికూల ప్రభావం గురించి చెప్పనవసరం లేదు. ఆర్థికంగా కెనడా తీవ్రమైన అనిశ్చితిని ఎదుర్కొంటోంది.

ధనిక దేశాల్లో తలెత్తిన సంక్షోభం 2008 నుంచి నేటి వరకు కెనడాలో అనిశ్చితి సూచిక తీవ్ర వడిదుడులకు లోనవుతున్నది. రెండు వేల సంవత్సరం నుంచి 2008 వరకు 50 నుంచి 200 మధ్య కదలాడగా తరువాత అది వంద నుంచి 400 మధ్య ఊగిసలాడింది. 2020 కరోనా సమయంలో గరిష్టంగా 690, గతేడాది 650గా ఉంది. ట్రూడో ప్రకటనతో ఈ ఏడాది అది మరింతగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. నూతన ప్రభుత్వం ఏర్పడినప్పటికీ అక్టోబరులోగా ఎన్నికలు జరగాల్సి ఉండగా పెట్టుబడిదారులు ఎలాంటి నిర్ణయాలు తీసుకొనే అవకాశం లేదు. తమ ప్రాజెక్టులను తాత్కాలింగా నిలిపివేయటం లేదా వాయిదా వేసుకొనే అవకాశాలు ఉన్నాయి. ఇది ఉపాధి మీద కూడా తీవ్ర ప్రభావం చూపటం అనివార్యం. నూతన నియామకాలు పరిమితం అవుతాయి. కరెన్సీ కెనడా డాలరు విలువ కూడా గత వారంలో పతనమై కొత్త రికార్డు నెలకొల్పింది. ప్రధాని రాజీనామా ప్రకటన తరువాత స్వల్పంగా పెరిగినప్పటికీ అనిశ్చితిలో కొనసాగవచ్చు. కెనడా అతి పెద్ద వాణిజ్య భాగస్వామి అమెరికా. దిగుమతి చేసుకొనే వస్తువులపై 25 శాతం పన్ను విధిస్తానని డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన గురించి తెలిసిందే. ఆర్థిక రంగంలో అనిశ్చిత పరిస్థితి ఉన్న కారణంగా దీని గురించి బేరమాడే శక్తి కెనడాకు తగ్గుతుంది. ట్రంప్ చర్య అమెరికా వినియోగదారుల మీద భారాలు మోపినప్పటికీ కెనడా ఎగుమతుల మీద కూడా ప్రతికూల ప్రభావం చూపనుంది. 1985 నుంచి రెండు దేశాల మధ్య వాణిజ్య లావాదేవీలలో కెనడా మిగులులో ఉంది. తమ వస్తువులను మరింతగా దిగుమతి చేసుకోవాలని అమెరికా ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. గత కొద్ది నెలలుగా పార్టీ ఎంపీలు అనేక మంది డిమాండ్ చేసినప్పటికీ రాజీనామాకు ససేమిరా అన్న ట్రూడో డిసెంబరులో జరిగిన పరిణామంతో దిగిరాక తప్పలేదు. ప్రధానితో తన విభేధాల గురించి ఫ్రీలాండ్ రాజీనామా లేఖలో వెల్లడించారు. రాజకీయ జిమ్మిక్కులు భారీ మూల్యం చెల్లిస్తున్నాయంటూ పరోక్షంగా చేసిన విమర్శల లేఖను బహిర్గతం చేయటంతో వత్తిడి మరింత పెరిగింది. ఈ ఏడాది బడ్జెట్ లోటు 20 బిలియన్ డాలర్లు ఉంటుందని అంచనా వేయగా అది 60 బిలియన్ డాలర్లకు పెరిగింది. బడ్జెట్ లోటు, ఆర్థిక అసమానతలను తగ్గిస్తానంటూ యువకుడిగా రంగంలోకి దిగిన ట్రూడోకు యువతరం బ్రహ్మరథం పట్టటంతో 2015లో ఘన విజయం లభించింది, ఆచరణలో దానికి భిన్నంగా వ్యవహరించాడు. తీవ్రమైన అవినీతి ఆరోపణలను కూడా ఎదుర్కొన్నాడు. ట్రూడో రాజీనామాతో పాలక లిబరల్ పార్టీ, ప్రతిపక్ష కన్సర్వేటివ్ పార్టీ నుంచి ప్రధాని పదవికి పోటీ పెరిగింది. మంత్రి పదవికి రాజీనామా చేసిన క్రిస్టియా ఫ్రీలాండ్, ప్రస్తుతం రవాణా శాఖ మంత్రిగా ఉన్న భారతీయ సంతతికి చెందిన అనిత ఇందిరా ఆనంద్, విదేశాంగ మంత్రి మెలినా జోలీ కూడా ప్రధాన పోటీదారుగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఆఫ్ కెనడా గవర్నర్‌గా పని చేసి ట్రూడోకు సలహాదారుగా ఉన్న మార్క్ కార్నే కూడా రేసులో ఉన్నాడు. ప్రభుత్వానికి అపకీర్తి తెచ్చిన కార్బన్ పన్ను విధింపు ఇతగాడి సలహా మేరకే జరిగింది. మూడు సార్లు ఓట్లు అధికంగా తెచ్చుకున్నప్పటికీ అవసరమైన సీట్లు తెచ్చుకోవటంలో విఫలమైన ప్రతిపక్ష నేత పిరే పోయిలివరే ఎన్నికల్లో మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకొనేందుకు సిద్ధం అవుతున్నాడు. ఒక టీవీ జరిపిన సర్వేలో పిరేకు 44.2 శాతం మంది మద్దతు ప్రకటించగా ట్రూడోకు 24 శాతం ఉన్నారు. కరోనా తరువాత వివిధ దేశాలలో జరిగిన ఎన్నికల తీరుతెన్నులను చూస్తే అధికారంలో ఉన్నవారందరూ దాదాపు ఓడిపోయారు. కెనడాలో కూడా లిబరల్ పార్టీ పరిస్థితి అలాగే ఉంది. రకరకాల ఆకర్షక వాగ్దానాలతో మద్దతు పొందిన వారిని హృదయ సామ్రాట్టులుగా జేజేలు కొట్టిన జనమే%ా%తీరు మారితే ఏ విధంగా తరిమి కొట్టారో బంగ్లాదేశ్, శ్రీలంక పరిణామాలు స్పష్టం చేశాయి. మన దేశంలో పాలక పార్టీలు వీటి నుంచి గుణపాఠాలు తీసుకుంటాయా?

# నవ్వు దివ్యౌషధం..

నవరసాల సారమే జీవనం. అందులో ఏ రసం పాలు తక్కువైనా సమస్య లేదు కానీ, హాస్యరసం పాలు మాత్రం అసలు తక్కువకాకూడదు. అది లోపిస్తే జీవితమంతా వేదనే మిగులుతుంది. అయితే, నేటి యాంత్రిక జీవనంలో, పోటీ ప్రపంచంలో మన జీవితాల్లో హాస్యరస పాలు క్రమంగా తగ్గిపోతోంది. ఆవేశం, ఆగ్రహం, అసంతృప్తి, అహం, మానసిక ఒత్తిడి వంటివి నవ్వును, నవ్వే గుణాన్ని మింగేస్తున్నాయి. ప్రపంచ నవ్వుల దినోత్సవం మొదటి సారిగా 1998, జనవరి 10న భారత దేశంలోని ముంబైలో జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా నవ్వు యోగా ఉద్యమాన్ని ప్రారంభించిన డాక్టర్ మదన్ కటారియా ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేశాడు. మొదట జనవరి రెండవ ఆదివారం జరుపుకునే వారు. జనవరిలో చలి ఎక్కువగా ఉంటుందన్న హాస్య ప్రియులు కోరిక మేరకు లాఫ్టర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ దీన్ని మే మొదటి ఆదివారం జరుపుతూ వచ్చింది. అయితే భారత దేశంలో జనవరి 10న మొదటి సారి ఈ దినోత్సవాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది భారత దేశమే, భారతీయుడే కావడం విశేషం. ముంబైకి చెందిన ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ మదన్ కటారియా ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని సృష్టించారు. 'నవ్వు ఒక యోగం' అనే కాన్సెప్ట్ను ప్రపంచానికి చాటిన అయన భారతీయుడే కావడం విశేషం.వ్యక్తులు తమను తాము మార్చుకోవటానికీ, ప్రపంచాన్ని శాంతియుతంగా, సానుకూలంగా మార్చడానికి అవసరమైన శక్తివంతమైన భావోద్వేగం నవ్వు ఒక్కటే. నవ్వు అనేది ఒక వ్యక్తి ముఖ కవళికలపై, భావోద్వేగాలపై ప్రభావం చూపుతుందన్న ఉద్దేశ్యంతో మదన్ కటారియా నవ్వు యోగా ఉద్యమాన్ని ప్రారంభించాడు. మొదట్లో నవ్వుల క్లబ్ (లాఫర్ క్లబ్)గా ప్రారంభమైన ఈ వేడుక తరువాత కాలంలో 65 దేశాలలో ఆరు వేల క్లబ్బుల వరకు విస్తరించింది. నవ్వడం వలన శరీరంలో ఉన్న రోగాలన్నీ మటుమాయమై పోతాయని ఆరోగ్య నిపుణులు చెపుతున్నారు. నవ్వడం మూలాన జీవితంలోని ఎన్నో రకాల ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చని వారంటున్నారు. రోజులో కనీసం నాలుగైదు సార్లయినా మనసారా నవ్వడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుంది. ఒక మనిషి సంతోషంగా ఉంటే అతని కుటుంబం సంతోషంగా ఉంటుంది. అలా కుటుంబాలన్నీ సంతోషంగా ఉంటే సమాజమంతా సంతోషంగా ఉంటుంది.. అప్పుడు ప్రపంచమంతా సంతోషంగా ఉంటుందనేది ఈ నవ్వుల దినోత్సవ నిర్వహణ వెనుక ఉన్న భావన.


భారతదేశంలో హాస్యానిది తొలి నుంచీ పెద్దపీటే. రాజుల ఆస్థానాలలో విదూషకులు కేవలం మహారాజులను నవ్వించడానికే ఉండేవారు. తెనాలి రామకృష్ణుడు, బీర్బల్? పండించిన హాస్యం అజరామరం. ఈ రెండు తరహాలు కథలు నవ్వుతో పాటు ఆలోచననూ కలిగిస్తాయి. నిజానికి నవ్వుతో లేదా జోక్?తో ఆలోచనను రేకెత్తించే హాస్యమే మరుపు రాకుండా మిగిలి పోతుంది. అక్బర్? -బీర్బల్? కథలు ఎన్నో ఆలో చనలను రేకెత్తిస్తాయి. తెనాలి రామకృష్ణుడి కథలు తెలివిని పెంచుతాయి. పరమానందయ్య శిష్యుల కథలు కూడా మంచి హాస్యాన్ని పుట్టిస్తాయి. మన జానపద గీతాల్లోనూ హాస్యరసం పొంగి పొర్లుతుంది. ఇంకా పల్లెసుద్దుల్లో, పల్లెల్లో పనిపాటు చేసుకుంటూ పాడుకునే పాటల్లో ఎంతో సునిశిత హాస్యం దొర్లుతుంది. పువ్వులు, పక్షులు, జంతువులు.. తమ తమ స్వభావాలతో తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని, పరిసరాలను ఆనందమయంగా చేసుకుంటాయి. వాటితో పోలిస్తే విచక్షణ, వివేకం కలిగిన మానవులం ఈ జీవితాన్ని, ఎందుకు సంతోషకరం చేసుకోలేం. ఈ సృష్టిలో పైసా ఖర్చు లేనిది చిరునవ్వు మాత్రమే. కానీ, దాన్ని 'కొనితెచ్చు' కోవాల్సినంత దుస్థితిలో మానవ జీవితాలు ఉన్నాయి. రోజుల్లో వస్తున్న సగం జబ్బులకు ఒత్తిడే కారణం. 70 శాతం రోగాలు ఒత్తిడితోనే కలుగుతున్నాయనేది వైద్య అధ్యయనాల సారాంశం. అధిక రక్తపోటు, గుండె జబ్బులు, డిప్రెషన్? (కుంగుబాటు), అలర్జీ, ఇన్సోమియా, మైగ్రేయిన్?, ఆతృత, పెప్టిక్? అల్సర్?.. ఇవన్నీ ఒత్తిడి వల్ల వచ్చేవే. నవ్వుల టానిక్? మాత్రమే వీటికి ఔషధం. ఉదయం లేస్తూనే ఒక చిరునవ్వును ముఖంపైకి తెచ్చుకుంటే ఇవన్నీ మటుమాయమైనట్టే. నవ్వుతో రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన లింఫొజైట్స్ ఉత్పత్తి పెరుగుతుంది. ముక్కు, శ్వాసకోశాల్లోని పొరల్లో మెరుగుదల ఉంటుంది. శరీరంలో సహజరోగ నిరోధక హార్మోన్ల ఉత్పత్తి పెరిగి ఆర్థరైటిస్, స్పాండలైటిస్, మైగ్రేన్ లాంటి వ్యాధులకు ఉపశమనం లభిస్తుంది. ఊపిరి తిత్తుల సామర్థ్యం, రక్తంలో ఆక్సిజన్ పరిమాణం పెరుగుతాయి. దీని వల్ల ఆస్తమా రోగులకూ మేలు జరుగుతుంది. మనుషులు వేర్వేరు భాషలు, దేశాలకు చెందిన వారైనా అందరికీ అర్థమయ్యే, అందరికీ వచ్చే యూనివర్సల్ లాంగ్వేజ్ మాత్రం నవ్వే. ఇది ఎవరూ నేర్చుకొనే అవసరం లేని భాష. అందరిలోనూ సహజ, స్వభావ సిద్ధంగా ఉంటుంది. అయితే, ప్రతి మనిషీ తనలో సహజంగా ఉండే నవ్వును నవ్వడం లేదా దానిని ఉపయోగించడం నానాటికీ మరిచిపోతున్నాడు. పుట్టుకతోనే అబ్బే విద్య నవ్వు మాత్రమే. సకల జీవరాశిలో మనిషికి మాత్రమే నవ్వుకునే, నవ్వే గుణమూ, లక్షణమూ ఉన్నాయను కోవడం అజ్ఞానం. చాలా గుణాలలాగే నవ్వు కూడా మన చుట్టూ ఉన్న జీవరాశి అంతటిలో ఉన్నాయి. పువ్వులు వికసించడమే హాసం. పక్షుల కిలకిలరావాలే కిలకిలల నవ్వులు. జంతువులు చేసే కొన్ని శబ్దాలు నవ్వులకు సంకేతాలే. నవ్వు అనేది మనిషి అభ్యాసంతో నేర్చుకునే విద్య కాదు. జన్మతః లభించిన లక్షణం. సెల్ ఫోన్లు మానవ జీవితంపై ఎంతో ప్రభావం చూపుతున్నాయి. సెల్?ఫోన్లు వచ్చాక మనుషుల మధ్య మాటలే కరువయ్యాయి. ఇద్దరు మనసు విప్పి మాట్లాడు కుంటేనే కదా.. ఆ సంభాషణలో నుంచి హాస్యం పుట్టేది. ఇప్పుడు ఎవరికి వారు సెల్‌ఫోన్ల తోనే మాట్లాడు తున్నారు. అరచేతిలోని సెల్ ఫోన్ మనసుకు నవ్వును తాకనివ్వడం లేదని ఎవరూ గుర్తించడం లేదు. వాట్సాప్‌లో పోస్టుల జోకులకే నవ్వు తున్నాం. స్వతహాగా నవ్వడం ఏనాడో మరిచి పోయాం. చింతలు, చికాకులు, అర్థం లేని లక్ష్యాల వైపు పరుగులతో మనిషిలో హాస్య ప్రియత్వ సహజ లక్షణం తగ్గిపో తున్నది. నవ్వు ఇలా మహా భాగ్యమై పోయినందుకే లాఫింగ్? క్లబ్బులు వచ్చాయి. మనిషి కొత్తగా నవ్వడం నేర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నవ్వు యోగమే కాదు.. నవ్వు వ్యాయామం కూడా. ముఖంలో నవ్వు కనబడాలి అంటే ముఖం లోని ముప్పై రెండు కండరాలు కదలాలట. నవ్వడం కూడా ఒక వ్యాయామం. ఒక్క నవ్వుతో 32 కండరాలను కదిలించడం అంటే అది ఎంత గొప్ప వ్యాయామం కాక మరేమిటి. చక్కని నవ్వు వల్ల ముఖ కవళికలు మెరుగవుతాయి. ముఖ కండరాల్లో రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. వృద్ధాప్య ఛాయలు, ముడతలను దరి చేరనివ్వదు. మనసు స్వచ్ఛంగా ఉన్న వాళ్లకే స్వచ్ఛమైన నవ్వు వస్తుంది.యోగాతో పోలిస్తే నవ్వడం చాలా సులువు. యోగా అంటే కొన్ని భంగిమలు ప్రదర్శించాలి. దీనికి అవేమీ అవసరం లేదు. పెదాలను కాస్త కదిలిస్తే చాలు.. మానసిక ఒత్తిడిని నవ్వు తగ్గిస్తుంది. హాయిగా నవ్వడం వల్ల ఒత్తిడి దిగిపోయి రిలాక్స్ కలుగుతుంది. కుంగుబాటు (డిప్రెషన్?) నుంచి నవ్వు బయట పడవేస్తుంది. ఉద్విగ్నత, భావోద్వేగాలను నవ్వు సమస్థితిలో ఉంచుతుంది. ఇవి అదుపులో ఉంటేనే ఇతరులతో సంబంధ బాంధవ్యాలు సవ్యంగా గలుగుతారు. అంటే మనసులో ఎటువంటి కల్మషం లేని వారు మనసారా స్వచ్ఛంగా నవ్వగలరు.

# తెలుగు సాహిత్యానికి పింగళి సేవ

అగ్రశ్రేణి కవిగా, విమర్శకులుగా, పరిశోధకులుగా, వక్తగా, సాహిత్యాచార్యులుగా ప్రసిద్ధి గాంచిన సాహితీ వేత్త ఆచార్య పింగళి లక్ష్మీకాంతం. ఆంధ్ర భోజుడు శ్రీ కృష్ణ దేవ రాయలు ఆస్థానంలోని అష్ట దిగ్గజ కవులలో ఒకరైన పింగళి సూరన వంశీయులు, తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగారి శిష్యులు, కుర్తాళం సిద్ధేశ్వరి పీఠాధి పతులు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీ స్వామి వారికి గురువులు పింగళి. పింగళి లక్ష్మీకాంతం (జనవరి 10, 1894 - జనవరి 10, 1972) ప్రసిద్ధ తెలుగు కవి. లక్ష్మీకాంతం అధ్యాప కులుగా, నటులుగా, కవిగా బహు ముఖ ప్రజ్ఞను ప్రదర్శించారు. పింగళి కాటూరి జంటకవులలో పింగళి ఆయనే. పింగళి లక్ష్మీకాంతం 1894, జనవరి 10 న కృష్ణా జిల్లా ఆర్తమూరులో వెంకట రత్నం, కుటుంబమ్మలకు జన్మిం చారు. రేపల్లెలో ప్రాథమిక విద్యా భ్యాసం, మచిలీ పట్నం లోని హిందూ ఉన్నత పాఠశాల, నోబుల్ కళాశాలలో చదివారు. మద్రాసు విశ్వ విద్యా లయంలో ఎం.ఏ. పట్టా పొందారు. తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రికి శుశ్రూష చేసి, సంస్కృతాం ధ్రాలలో బాగా పఠించి ఆ మహాను భావుల శిష్యులలో అగ్ర గణ్యుల య్యారు. కాటూరి వెంకటేశ్వర రావుతో కలసి ఆయన ఆంజనేయ స్వామిపై శతకం చెప్పారు. వీరిరు వురు జంట కవులుగా పలు చోట్ల శతావధా నాలు చేశారు. పాండవో ద్యోగ విజయములు, ముద్రా రాక్షసము నాటకాలలో ధర్మరాజు, రాక్షస మంత్రిగా పాత్రలు పోషించి పేరు పొందారు. నోబుల్ కళాశాలకు చెందిన పాఠశాలలో ఆంధ్ర పండితుడిగా పని చేశారు. మద్రాసు విశ్వ విద్యాలయం లోని ప్రాచ్య పరిశోధన విభాగంలో కొంతకాలం పరిశోధన చేశారు. ఆంధ్ర విశ్వ కళా పరిషత్తులో, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో ఆంధ్రాచార్యులుగా, అధ్యక్షులుగా పని చేశారు. 1906లో ప్రారంభమైన ఆంధ్ర విశ్వ విద్యాలయంలో తెలుగు కోర్సు 1931లో ప్రారంభమైనప్పుడు దానికి లెక్చరర్ గా, శాఖాధ్యక్షులు గా, పింగళి లక్ష్మీ కాంతంను నాటి ఉప కులపతి డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ పిలిపించి నియమించారు. 1949 వరకు అక్కడ పని చేసి, తర్వాత కేంద్ర సాహిత్య అకాడమీ స్థాపించాక తెలుగు భాషా ప్రతి నిధిగా చేరారు. విజయవాడ ఆకాశ వాణి కేంద్రంలో ప్రసంగాల విభాగా నికి ప్రయోక్తగా ఉన్నారు.1954 - 1961 విజయవాడ ఆకాశవాణి కేంద్రం సలహాదారుగా పని చేశారు. హైదరాబాద్ కు బదిలీ చేస్తే ఉద్యో గమే వదులు కుంటామని భీష్మించు కుని కూర్చున్నారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం నుండి ఆహ్వానం అందుకుని అందులో చేరారు. అలా ఆంధ్రలోని ఉత్తమ విశ్వ విద్యాలయాల తెలుగు విభాగాలకు ఆయన పునాది వేశారు. తిరుపతిలో ప్రొఫెసర్ గా పదవీ విరమణ చేస్తూనే తెలుగు మాధ్యమంలో డిగ్రీ స్థాయివరకు విద్యాబోధన అంశం, తెలుగు అకా డమీ రూపకల్పన తదితరాలపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. విశ్రాంత జీవితంలో మిత్రులు, శిష్యుల ప్రోద్బలంతో కొద్ది కాలమే పుస్తకరచన, ప్రచురణ చేపట్టారు. 75ఏళ్ళ వయసులో, ఆరు దశా బ్దాలు సహ జీవనం చేసిన నేపథ్యంలో, 1969లో సతీ వియోగం ఆయనను కుంగ దీసింది. సాహిత్య వ్యవహారాలు, అధికార సంఘాల, బాధ్యతలను చేపట్టినా, మనసు లోని బాధను మరచి పోలేక పొయ్యారు. ఆంధ్ర సాహిత్య అకాడమీలో విశిష్ట సభ్యత్వం, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ గౌరవ డాక్టరేట్ బిరుదు అందుకున్నారు.1970 నాటికి అనారోగ్యాలు ఆయనను వెంటాడాయి. అయితే చికిత్స కోసం1971 ఆగస్టులో తిరుపతి నుండి హైదరాబాద్ వెళ్ళారు. 1972 జనవరిలో సంక్రాంతికి ముందు తెలుగు సాహిత్య రంగంలో అవిరళ కృషి సల్పిన పింగళి లక్ష్మీ కాంతం1972 సంవత్సరం జనవరి 10 తేదీన ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. సాధారణంగా జయంతి, వర్ధం తులు ఒకేరోజు రావటం బహు అరుదు. అయితే పింగళి పుట్టిన రోజు, మరణించిన రోజు ఒక్కటే జనవరి 10 కావడం విశేషం.

# ఆంగ్లం - హిందీకి సారుప్యతలున్నాయా?

హిందీ భాష ఒక్క హిందుస్థాన్‌కే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా 610 మిలియన్ల ప్రజలు మాట్లాడుతున్నారు. ఇంగ్లీష్ (1,456 మిలియన్లు), మాండరిన్ చైనీస్(1,138 మిలియన్లు) తర్వాత అటుకులు మాట్లాడే 'ప్రపంచ భాష'గా హిందీకి ప్రత్యేకత ఉన్నది. హిందీ భాష వ్యాప్తిలో సినిమా పాత్ర వెలకట్టలేనిది. ప్రపంచంలోనే అతి పెద్ద బాలీవుడ్ ఫిలిమ్ ఇండస్ట్రీ విడుదల చేస్తున్న హిందీ సినిమాలతో ప్రపంచ దేశాలన్నింటిలో హిందీ విస్తృత ప్రచారం, ఆదరణ, మక్కువ క్రమంగా పెరుగుతున్నది. తొలిసారిగా 10 జనవరి 1975న హిందీ భాష ప్రాధాన్యం, మాధుర్యాలు, భాషాభిమానాల ఏకీకరణ, ప్రముఖ రచయితల ప్రస్తావనల లక్ష్యాలతో కూడిన "ప్రపంచ హిందీ మహాసభలు" పెద్ద ఎత్తున విజయవంతంగా నిర్వహించారు. ఈ రోజుకు గుర్తుగా 2006 నుంచి ప్రతి ఏట 10 జనవరిన "ప్రపంచ హిందీ దినోత్సవం లేదా విశ్వ హిందీ దివస్" నిర్వహించుతోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ హిందీ దినం సందర్భంగా హిందీ భాష మాట్లాడడం, రచనలు, సాహిత్యం, హిందీ భాషను మాట్లాడే ప్రపంచ మానవాళిని ఏకం చేయడం, సంస్కృతులను ప్రచారం చేయడానికి ఈ వేదికలను ఉపయోగిస్తున్నారు. అంతర్జాతీయ వేదికల్లో హిందీ భాషకు పట్టం కట్టడం, సాహిత్య వారసత్వాల పరిరక్షణ,విద్యాలయాల్లో హిందూ భాష బోధనలను ప్రోత్సహించడం, హిందీ భాషకు అందాన్ని ఆదరణను




తీసుకువచ్చిన సాహితీవేత్తలను సముచితంగా గౌరవించడం ఈ వేదికలో విధిగా జరగాలి. ప్రపంచ హిందీ దినం-2025 థీమ్‌గా "ఏకత, సాంస్కృతిక ఆత్మగౌరవ ప్రపంచ గొంతుక-హిందీ" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. డిజిటల్ అంతర్జాల సాంకేతిక ప్రపంచ ఏకీకరణలో హిందీ కూడా ప్రధాన భూమిక నిర్వహించే విధంగా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని భాషాభిమానులు కోరుకుంటున్నారు. సంస్కృత భాష నుండి జనించిన ఇండో-ఆర్యన్ భాషగానే కాకుండా ఇండో-యూరోపియన్ భాషగా కూడా హిందీ పేరుంది. ఈ కారణంగానే యూరోపియన్ భాషలతో, ముఖ్యంగా ఆంగ్ల భాషతో హిందీకి పలు సారూప్యతలు కనిపిస్తాయి. భారత దేశంలో అధికారిక భాషగా హిందీకి ప్రత్యేక స్థానం ఇవ్వబడింది మన దేశంలో 345 మిలియన్ల ప్రజలు హిందీ మాట్లాడితే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 610 మిలియన్ల జనులు హిందీ భాషలో సంభాషిస్తున్నారు. ఆసియా ఖండంలో అధిక జనులు హిందీ మాట్లాడుతుండగా దక్షిణ ఆఫ్రికా, అమెరికా, ఫిజీ, మారిషస్, బంగ్లాదేశ్, యెమన్, ఉగాండా లాంటి దేశాల్లో కూడా భాష పోషణ కనిపిస్తుంది. నేడు మేధో వలసలు పెరగడంతో ప్రపంచ దేశాలకు కూడా హిందీ విస్తరించడా క్రమంగా పెరుగుతున్నది. దేవనగరి లిపిలో ప్రకటించే హిందీకి మృదు భాషగా కీర్తి ఉన్నది. ఉత్తర భారతంలోని రాష్ట్రాల ప్రజలు హిందీ భాషను అధికంగా వినియోగిస్తున్నారు. 14 సెప్టెంబర్ 1949 రోజున హిందీని అధికారిక భారత భాషగా తీర్మానించిన కారణంగా 14 సెప్టెంబర్ రోజున "జాతీయ హిందీ దినం" కూడా ప్రతి ఏట నిర్వహించుకుంటున్నామని మరిచి పోరాదు. హిందీ భాషను విశ్వవ్యాప్తంగా ప్రచారం చేయడం, హిందీ భాష సంస్కృతులను కాపాడడం, విద్యాపరంగా ప్రోత్సహించడం, భాషను కాపాడుకోవడం, సాంస్కృతిక వినియమ మాద్యమాల, అంతర్జాతీయ ఏకీకరణ సాధనంగా వినియోగించానికి ప్రతి ఒక్క భాషాభిమానం కృషి చేయాలి. ప్రపంచ హిందీ దినం రోజున సాహితీ కార్యక్రమాలు, హిందీ భాష ఆధార పోటీలు, విద్యాబోధనలు, సాంస్కృతిక వేడుకలు, ప్రచార మాద్యమాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే వేదికగా ఉపయోగపడాలి.

## ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్

# సామూహిక సీమంతాలు.





**కొత్తూరు జనవరి 09 ప్రజా జ్యోతి న్యూస్..** ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమము సందర్భంగా. తే09:01:2025దీ. గురువారము నాడు శ్రీకాకుళం జిల్లా, కొత్తూరు మండలం, కురిగాం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, డాక్టర్ %ూ%. ప్రసన్న కుమార్ గారి అధ్యక్షతన, పాతపట్నంనకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు,జరిగాయి.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు రామరాజు మాట్లాడుతూ–తల్లి సౌభాగ్యాన్ని, పుట్టబోయే బిడ్డ దీర్ఘాయుష్షును కోరుతూ, తల్లి ,అత్తగారు, భర్త, శ్రేయోభిలాషులు, ముత్తైదువులు ఆశీర్వదిస్తూ చేసే కార్యక్రమమే సీమంతం అని అన్నారు. డాక్టర్ పి. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ–కడుపులోని బిడ్డ ఆరోగ్యకరముగా ఎదగడానికి, తల్లి శారీరక, మానసిక ఉల్లాసం ఎంతో అవసరం. ఆ సమయములో భర్త, కుటుంబ సభ్యులు ఆమెను అంత అపురూపంగా చూసుకోవాలి అని అన్నారు.ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ ఈశ్వరమ్మ , అప్పల నరసమ్మ మాట్లాడుతూ ౧–గర్భం ధరించిన స్త్రీకి, గర్భకోశం మీద కావలసినంత జీవనాడుల ఒత్తిడి కావాలి. చేతుల్లో నరాలకీ, గర్భకోశానికి అవినాభావ సంబంధం ఉంది. అందువల్ల గాజులు తొడగడం వలన గర్భ కోసంకు సరైన ఒత్తిడి వచ్చి సుఖ ప్రసవం జరుగుతుంది అని అన్నారు.ఈ.వో. బుచ్చి బాబు, సూపర్వైజర్ తిరుపతిరావు, కంటి వైద్యులు ఐ. జానకిరామయ్య మాట్లాడుతూ ౹పోషకాహారం ఐరన్, అయోడిన్ ,పోలెట్ ఉన్నటువంటి ఆహార పదార్థాలు గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు తీసుకోవాలి. తాజా పండ్లు, ఆకుకూరలు, బీన్స్ , మాంసం ,చేపలు తినడం చాలా మంచిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ట్రస్ట్ అధ్యక్షులు రామరాజు ని వైద్య సిబ్బంది , అంగన్వాడి కార్యకర్తలు, ఐసిడిఎస్ సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు.

# అమిత్ షా రాజీనామా చేయాలి: కాంగ్రెస్ పార్టీ






**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమం అధ్యక్షులు %వీ%. మహేంద్ర ఆధ్వర్యంలో. బాబా సాహెబ్ %ణతీ. దీతీ%. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు. గాలి మల్లికార్జున. షేక్ అలం నవాజ్ . వైవీ. రాహమతుల్లా. ఫిరోజ్ ఖాన్. ఖాదర్ వలీ. ముస్లిం మైనార్టీ నాయకులు మాలిక్ సాబ్. నబి రసూల్. పాల్గొని. మాట్లాడుతూ 18-12-2024. తేదీన శీతాకాల పార్లమెంటు సమావేశంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై అవహేళనగా మాట్లాడి నందుకు . జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంట్ లో అమిత్ షా రాజీనామా చేసి. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అమిత్ షా క్షమాపణ చెప్పకపోగా బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానించాలి అని దుర్దేశంతో నే మాట్లాడడం జరిగింది. ఈ విషయంపై జాతీయస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాలు చేసిన అమిత్ షా స్పందించకపోవడం వలన కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునివ్వడంతో. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు. %. ూ%.షర్మిల రెడ్డి ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు. %%. మధుసూదన్ రెడ్డి సూచన మేరకు ఇవాళ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా,బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పూర్తిగా అవగాహన ఆయనకు లేదు అని భావించాలి. కాంగ్రెస్ పార్టీ మీకు సూచిస్తూ. బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ప్రపంచ మేధావి. అలాంటి వ్యక్తి భారత రాజ్యాంగాన్ని నిర్మించి. భారత దేశంలో ప్రతి పౌరుడుకు హక్కులు కల్పిస్తూ. మనిషిని మనిషిగా గుర్తించాలని ఓసి లో ఉన్న పేదలకు బిసి ముస్లిం మైనార్టీలకు. మహిళలకు బడుగు బలహీన వర్గాలకు. ఆయనే ఒక దేవుడులా భావిస్తున్నారు ఇవాళ కేంద్ర హోంశాఖ మంత్రి మీరు అయ్యారంటే. అది కేవలం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆలోచన విధానమే. అని మీరు తెలుసుకోవాలి. బిజెపి పార్టీ బ్యాలెట్ పేపర్ తో మీరు గెలిచుంటే. బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి గొప్పతనం మీకు తెలిసి ఉండేది. ఈవీఎం ద్వారా రిమోట్ కంట్రోల్ సిస్టంతో. ప్రజలను మభ్యపెడుతూ గెలిచిన పార్టీ. మీది. అందుకు ఆ మహానుభావుడు. గురించి మీకు తెలియక పోవడం చాలా సిగ్గుచేటు. ఇప్పటికైనా అమిత్ షా కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేసి. బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి కాళ్లు పట్టుకొని క్షమాపణ అడగాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.. కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు %వీ%. సువర్ణ. నరసన్న. కోర్టు మస్తాన్. తాయి దాస్. రామ్ చంద్ర. కుమార్. శ్రీనివాసులు. జిలాన్. కిష్టప్ప. కొమ్ము రామాంజనేయులు. శ్రీనివాసులు. నితీష్. తదితరులు పాల్గొన్నారు

## దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని
## దౌల్తాపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి

**గుంతకల్లు జనవరి 9 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం సమన్వయ కర్త దౌల్తాపురం ప్రభాకర్ ఆధ్వర్యములో గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో గ్రామ స్థాయి తీర్మానం లో భాగంగా భారత హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని అలాగే దేశ ప్రజలకు క్షమాప ణ చెప్పాలని గ్రామంలో తీర్మానం చేసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దౌల్తాపురం ప్రభాకర్ మాట్లాడుతూ మోడి ప్రభుత్వంలోవున్న అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి,భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచాని కి ఆదర్శవంతమైన నాయకుడు డా బి.ఆర్ అంబేద్కర్ ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా రాజీనామా చేయాలి మరియు మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి అని డిమాండ్ చేశారు.అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్.స్వామి దాస్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి మద్దతు ఇస్తూ ఆయన మాట్లాడుతూ డా బి.ఆర్. అంబేద్కర్ దేశాని కే దశ దిశ నిర్దేశం చేసి భారతదేశమే ఆయన అడుగు జాడల్లో నడుస్తున్నా తరుణంలో అమిత్ షా అంబేద్కర్ పై వాఖ్యలు చేయడానికి ఖండిస్తున్నామని తక్షణమే అమిత్ షా రాజీనామా చేసి బేషరతు గా క్షమాపణం చెప్పి అంబేద్కర్ కి కాళ్లు మ్రొక్కాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు పట్టణ అధ్యక్షులు తగరం. రామాంజనేయులు,మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా,పిసిసి డెలిగేట్ సభ్యులు పి.లక్ష్మి నారాయణ యాదవ్,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రామచంద్ర,మైనార్టీ నాయకులు షేక్ యూసుఫ్, ఎస్సీ సెల్ నాయకులు దాసరి రవికుమార్,ఎమ్మార్పీఎస్ నాయకులు జయరామ్, ఫక్కీరప్ప,మహిళా నాయకురాళ్లు ఎం.దీప్తి, తులసి,లత తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు
## మాల మహానాడు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** సంక్రాంతి పండుగ సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు మునిసిపల్ పారిశుద్ధ కార్మికులకు దాదాపు 200 మందికి పైగా మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్ ఎమ్మార్వో రమాదేవి,మున్సిపల్ చైర్మన్ భవాని ,గుంతకల్ వన్ టౌన్ సిఐ మనోహర్, కెవిపిఎస్ డివిజన్ నాయకులు రమేష్, హాజర్రై మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు సంక్రాంతి పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాలు నాయకులు, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.



## లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు ఆధ్వర్యంలో సిసి రోడ్లు నిర్మాణం..



**కొత్తూరు జనవరి09, ప్రజా జ్యోతి న్యూస్..** కొత్తూరు మండల కేంద్రంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు ఆధ్వర్యంలో పలు సిసి రోడ్లు నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయి. కొత్తూరు గ్రామంలో ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎ గ్రాంట్ ద్వారా దేవర వీధిలో సిసి రోడ్ వెయ్యడం జరుగుతుంది. అలాగే మండల పరిషత్ గ్రాంట్ ద్వారా నేతాజీ నగర్ కాలనీ సిసి రోడ్ వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ లక్ష్మీ నారాయణ నాయుడు, లోతుగెడ్డ భగవాన్ నాయుడు, పడాల వెంకట కృష్ణ,వైస్యరాజు తిరుమల, వైశ్యరాజు వెంకటరాజు, లోతుగెడ్డ పవన్, వెంకటరమణ,మొదలగు వారు పాల్గోన్నారు.

## రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రకృతి వ్యవసాయం కీలకం



**పాతపట్నం జనవరి 09 ప్రజాజ్యోతి న్యూస్ ..** పాతపట్నం మండలంలో ప్రకృతి వ్యవసాయానికి స్థానిక రైతులు మంచి మద్దతు తెలుపుతున్నారు. పాతపట్నం మండలం సింగుపురం గ్రామంలో పాతపట్నం డిఎంఎంటి ఎం. నరసింహమూర్తి ఆధ్వర్యంలో కూరగాయలు సాగు చేయడానికి రైతులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఐసిఆర్పి డోల రాజేశ్వరరావు పొలంలో సుమారు ఇరవై సెంట్లు విస్తీర్ణంలో ఏటీఎం మోడల్ పద్ధతిలో కూరగాయ విత్తనాలు, నార్లు వేయడం జరిగింది. కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ అన్ని రకాల కూరగాయలను ఏటీఎం మోడల్ లో ఒకే దగ్గర వేయడం వలన రైతులకు మంచి ఆదాయం వస్తుందని అన్నారు. పలు రకాల పంటలు సాగు చేయడం వలన రైతులకు అనేక రకాలుగా మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీ లు డి. జగన్నాయకులు,ఎస్ నారాయణ రావు, పి మధుసూదన రావు, పీ ధర్మారావు, వై భీమారావు, కే కళావతి, జే వనజాక్షి, జే ఆదామ్మ, కే శకుంతల తదితరుల రైతులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ సిటిజన్ హౌస్ హెూల్డ్ సర్వే శత శాతం పూర్తి చేయాలి.





**పాతపట్నం జనవరి 09 ప్రజా జ్యోతి న్యూస్** మిస్సింగ్ సిటిజన్ హౌస్ హెూల్డ్ సర్వే శత శాతం పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సెక్రటరీలు ,వీఆర్వోలు ఎనర్జీ అసిస్టెంట్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క సచివాలయ ఉద్యోగి మిస్సింగ్ సిటిజెన్ హౌస్ హెూల్డ్ సర్వే శత శాతం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఏమైనా ఇబ్బంది కలిగితే సంబంధిత శాఖతో మాట్లాడి పరిష్కారం చేసుకోవాలన్నారు. తాసిల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రైస్ కార్డ్స్, ల్యాండ్ రికార్డ్స్ లో మిస్ అయిన సిటిజన్స్ గురించి విపులంగా వివరించి ,ఎలా వాటిని అప్లోడ్ చేయాలనేది విఆర్వోలు అందరికీ తెలియపరిచారు. ఎంపీడీవో చంద్రకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం గురించి వివరించారు. ప్రతి ఒక్క పంచాయతీ నుండి ఇద్దరు లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి సూర్య ఘర్ పథకం వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఇఓ పిఆర్డి వెంకట్రావు, ఎలక్ట్రికల్ ఏఈ మరియు డిప్యూటీ తాసిల్దార్ ప్రసాదరావు, వీఆర్వోలు సచివాలయ సెక్రటరీలు ,ఎనర్జీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పట్టు పరిశ్రమతో అధిక దిగుబడులు





రైతులు మల్బరీ తోటల యాజమాన్యం పద్ధతులను పాటించాలి

రసాయనిక మందుల వినియోగాన్ని తగ్గించాలి

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

పట్టు శాస్త్రవేత్తలు డాక్టర్ సి రమేష్ , డావ్యర్ జె. సీతారాములు

పట్టు పరిశ్రమపై రైతులకు సాంకేతిక పరిజ్ఞానం

**పొందూరు , జనవరి 9 :** పట్టు పరిశ్రమ చేపట్టే రైతులు తప్పనిసరిగా అధిక దిగుబడులు తెచ్చే వంగడాలను ఎంపిక చేసుకుని మల్బరీ తోటల యాజమాన్య పద్ధతులను,సస్య రక్షణ చర్యలను సకాలంలో చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని పట్టు శాస్త్రవేత్తలు డాక్టర్ సి రమేష్ , డావ్యర్ జె. సీతారాములు తెలిపారు. పొందూరు మండలం మల్కాం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ పట్టు పరిశోధన మండలి హిందూపురం శాస్త్రవేత్తలు రైతులకు పట్టు పరిశ్రమపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు నూతన సాంకేతిక పద్ధతులను వివరిస్తూ , వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మల్బరీ తోటల పెంపకంలో రసాయనిక ,పురుగుల మందు వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంభించడం ద్వారా పంటనష్టం వాటిల్లకుండా పూర్తిస్థాయి దిగుబడులు పొందవచ్చునని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ పట్టు పురుగులను ప్రత్యేక వాతావరణంలో అత్యంత శ్రద్ధతో పెంచాలని,తద్వారా రోగాల బారిన పడకుండా ఉంటాయని తెలిపారు. ఈ క్రమంలో రైతులు తమ రేగింగ్ షెడ్ లను పంట ప్రారంభించే ముందు ,పంట పూర్తి అయిన తరువాత 5 శాతం బ్లీచింగ్ , సన్నపు ద్రావణం తో పూర్తిగా శుభ్రపరచా లన్నారు. షెడ్ నందు ఉష్ణోగ్రతలు , తేమశాతం నిర్దేశించిన ప్రకారం ఉండాలని సూచించారు. అనంతరం మలకాం గ్రామానికి చెందిన కె అప్పలనాయుడు ,రాపాక గ్రామానికి చెందిన కె నరేష్ అనే రైతులు తమ పట్టు పంట చివరి దశలో పట్టు గూళ్ళు అల్లె సమయంలో చంద్రికలు మీదకు మార్చిన తరువాత పట్టు గూళ్ళు అల్లడం లేదని తమ సమస్యను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకువచ్చి ఇందుకు తగిన పరిష్కారాన్ని సూచించాలని కోరారు. దీనికి స్పందించిన డాక్టర్ రమేష్ పలు సూచనలు అందజేశారు. పట్టు పురుగులు రేగింగ్ సమయాలలో మల్బరీ తోటలకు గాని , రేగింగ్ షెడ్ లోపల గాని క్రిమిసంహారక మందులు వాడరాదని సూచించారు. ఇవి పెంచే పరిసర ప్రాంతాల రైతులు తమ పంటలకు గాఢత కలిగిన క్రిమిసంహారక మందులు వాడటం వలన గూళ్ళు అల్లకుండా ఉంటాయని , కాబట్టి పట్టు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతం యూనివర్శిటీ ప్రొఫెసర్లు అనిత , కిరణ్మయి , జిల్లా పట్టు పరిశ్రమ అధికారి టి రాజేంద్ర ప్రసాద్ , పొందూరు ఎంపిడిఓ ఎం మన్మథ రావు , ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు , రైతులు , వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# తిరుపతి తొక్కిసలాట ప్రభుత్వ వైఫల్యమే

భక్తుల ప్రాణలంటే కూటమి ప్రభుత్వానికి లెక్క లేదు

చంద్రబాబు అసమర్థ పాలనకు తిరుపతి తొక్కిసలాట నిదర్శనం

మృతుల కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి

వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు



**శ్రీకాకుళం , జనవరి 9:** భక్తుల ప్రాణాలంటే కూటమి ప్రభుత్వానికి లెక్క లేదని ,చంద్రబాబు అసమర్థ పాలనకు తిరుపతి తొక్కిసలాట ఘటన నిదర్శనమని వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు అన్నారు. శ్రీకాకుళం లో తన ఛాంబర్ వద్ద నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం దర్శనం కు వచ్చే భక్తులకు టోకెన్లు జారీ చేసే కేంద్రాల వద్ద గతంలో ఎన్నడూ లేని విధంగా ఊహించని రీతిలో తొక్కిసలాట జరిగి ఆరుగురి ప్రాణాలు కోల్పోయిన ఘటన పై ఆయన అవేదన వ్యక్తం చేశారు. లక్షల మంది భక్తులు వస్తారని తెలిసిన సరైన ఏర్పాట్లు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమయ్యారని మండిపడ్డారు. వి. ఐ.పి లు , వీవీఐపిలు దర్శనాలపై ఉన్న శ్రద్ధ సామాన్య భక్తుల దర్శనం పై లేదన్న వాస్తవాన్ని ఈ తొక్కిసలాట ఘటన రుజువు చేసిందన్నారు. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో లక్షల సంఖ్యలో భక్తులు వచ్చిన ఎటువంటి అసౌకర్యం లేకుండా భక్తులు స్వామివారి దర్శనం చేసుకునే వారన్నారు. రాజకీయాలు , ప్రచార ఆర్భాటాలు తప్ప చంద్రబాబు నాయుడు చేసిందేమీ లేదన్నారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుపతి లడ్డూ లో కల్తీ జరిగిందని ఆరోపణలు చేస్తూ సాక్ష్యాత్తు కలియుగ దైవాన్ని చంద్రబాబు రాజకీయం కోసం వాడుకున్నారన్నారు. యాభై వేల టోకెన్లు జారీ చేస్తామని చెప్పి కనీస రక్షణ చర్యలు తీసుకోలేకపోవడం అసమర్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. నేడు అన్యాయంగా ఈ తొక్కసలాట లో చనిపోయిన ఆరుగురి మృతి ప్రభుత్వ హత్యలుగా పరిగణించాలని ,దీనిపై సుమోటా గా టీటీడి చైర్మెన్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గోదావరి పుష్కరాల తొక్కిసలాట లో సుమారు 29 మంది చనిపోతే కనీసం చంద్రబాబు నాయుడు ఒక్క నిమిషమైన మృతుల కోసం భాదపడిన సంఘటన లేదన్నారు. జగన్ పై తప్పుడు ఆరోపణలు , ప్రచారాలు చేయడం మానుకోవాలని, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని వదిలి ఇకపై పాలన పై దృష్టి సారించాలన్నారు. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే పట్టణంలో ఆకస్మిక తనిఖీలు



**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు ప్రాంతాలను బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజుతో కలిసి కమీషనర్ జి రఘునాథ రెడ్డి నందమూరి తారక రామారావు కూరగాయల మార్కెట్ ను మరియు రైతు బజారును పరిశీలించారు అనంతరం కమీషనర్ పురపాలక సిబ్బందితో కలిసి క్రిస్టియన్ భవన్ రోడ్డు లో డ్రైనేజీ కాల్వలో అధికంగా మురికి నీటి నిల్వలు ఉండడం చూసి పారుదల సక్రమంగా లేనందువలన పారిశుధ్య విభాగ అధికారులతో చర్చించారు అనంతరం యుద్ధ ప్రాధిపదికన నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ని సిబ్బందిని ఆదేశించారు గడియార స్తంభం దగ్గర నుండి సూర్యలంక వైపు గల రోడ్డు మార్జిన్ లు ఫుట్ పాత్ ల ఆక్రమాలపై పట్టణ ప్రణాళిక అధికారి కి కొన్ని సూచనలు చేసారు ఆక్రమణ దారులకు తెలియజేసి ఆక్రమణలు వెంటనే తొలగించాలని ఆదేశించారు అనంతరం అన్న క్యాంటీన్ ను పరిశీలించి అక్కడికి వచ్చిన ప్రజలను ఆహార నాణ్యత త్రాగునీరు శుభ్రత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి యస్ మల్లిఖార్జున రావు అసిస్టెంట్ ఇంజనీర్ జి ప్రసాద్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు శివరామకృష్ణ షేక్ ఇమామ్ శానిటరీ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసరావు పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## స్కూటర్ను ఢీకొట్టిన లగేజ్ వ్యాన్ వ్యక్తి మృతి.



**పాతపట్నం జనవరి09, ప్రజా జ్యోతి న్యూస్..** ఈరోజు మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలోసారవకోట వైపు నుండి పాతపట్నం వైపు స్కూటీపై వస్తున్న పాతపట్నం మండలం చాకపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మారెడ్ల కృష్ణారావు 54 సం" ని కొరసవాడ సమీపంలో పాతపట్నం నుంచి సారవకోట వైపు వెళుతున్న మ్యాక్సీ లగేజ్ వెహికల్ డ్రైవర్ పటాన్ రంజాన్ చిన్న బంది గ్రామం కోటబొమ్మాలి మండలానికి చెందిన వ్యక్తి వెహికల్ తో గుద్దడం వలన స్కూటీపై వస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మరణించినారు మృతుని భార్య నీలవేణి ఇచ్చిన రిపోర్టు మేరకు పాతపట్నం ఇన్చార్జ్ ఎస్సై మెలియాపుట్టి ఎస్సై రమేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మృతునికి ఇద్దరు కుమారు నవీన్ నేవీ జాబ్, తిరుపతి రావు ఆర్మీ జాబ్ చేస్తున్నారు..

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం-మాజీ రవాణా శాఖా అధికారి ఎం చిన్నారావు



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు స్థానిక గవర్నమెంట్ హైస్కూల్ ప్రాంగణంలో ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సూర్య అప్పారావు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం నేతృత్వంలో గ్రామీణ సాంప్రదాయ క్రీడాపోటీలలు రెండవ రోజు నిర్వహించారు.ఆహ్లాదకర వాతావరణంలో సాంప్రదాయ బద్దంగా జరిగిన కబడ్డీ పోటీల్లో ప్లేయర్స్ ని మాజీ రవాణా శాఖ ఉద్యోగి మిద్దెం చిన్నారావు పరిచయం చేసికుని కబడ్డీ పోటీలను తిలకించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు వలన మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ప్రజలు కుటుంబ సభ్యులతో గడుపుతూ సంక్రాంతి పండుగ జరుపుకోవాలని అన్నారు.సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన సాంప్రదాయ క్రీడా పోటీలకు సహకరించిన పోలీస్ శాఖకి అయన అభినందనలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

- ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం
- మండల విద్యా శాఖ అధికారి 2 పట్నాన రాజారావు



**పొందూరు , జనవరి 9:** నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మండల విద్యా శాఖ అధికారి 2 పట్నాన రాజారావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో సచివాలయం 1 మహిళా పోలీస్ మడ్డి లావణ్య ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యత , పర్యావరణ పరిరక్షణ , ప్లాస్టిక్ నివారణ తదితర అంశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థిని , విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి హాని కలగడం ద్వారా ప్రకృతి మనుగడ దెబ్బతింటుందని అన్నారు. ప్రతీ ఒక్కరి జీవనశైలి లో ప్లాస్టిక్ వాడకం అలవాటు అయిపోయిందని , ఆ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. ఈ సందర్భంగా మడ్డి లావణ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల్ని వాడేసి అవి బయట పడేయడం వలన పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. ఇటు మన ఆరోగ్యానికి అటు పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ సేకరించి అందజేసిన వారికి పేపర్ బ్యాగ్స్ ,స్టీల్ బాటిల్స్ లను బహుమతులుగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు

## భాష్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**పొందూరు,జనవరి 9:** స్థానిక భాష్యం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు.తొందరపడి ఓ కోయిల ముందే కూసిందన్నట్టు ఈ వేడుకలను అత్యుత్సాహంగా జరిపారు.వాస్తవికతను తలపించే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కలపను తెచ్చి బోగి మంటలను వేశారు.విద్యార్థులు రూపొందించి బొమ్మల కొలువు వీక్షకులను ఆకట్టుకుంది.అరవై రకాల పిండివంటలను తయారు చేశారు.దేవునికై నైవేద్యం సమర్పణ,పాలు పొంగించడం వంటి సంప్రదాయబద్ధమైన ప్రక్రియలను ఏర్పాటు చేశారు.బాల, బాలికల బహూకృత వేషధారణలు, సంప్రదాయ నృత్యాలు కనువిందు చేశాయి.సంక్రాంతి పండుగను చూపించే సెట్ ను ప్రదర్శించారు.పాఠశాల ప్రధానాచార్యులు టి.సుబ్రమణ్యం పర్యవేక్షణలో బోధన, బోధనేతర సిబ్బంది సహకారంతో ఈ ముందస్తు సంక్రాంతి సంబరాలు ఆద్యంతం అలరించాయి.

## నేటి నుండి జగనన్న సంక్రాంతి సంబరాలు

10,11 వ తేదీన జిల్లా స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు ప్రారంభం

వైసిపి ఆమదాలవలస నియోజకవర్గం సమన్వయ కర్త చింతాడ రవికుమార్



**ఆమదాలవలస , జనవరి 9:** 2025 జగనన్న సంక్రాంతి సంబరాలలో భాగంగా శ్రీకాకుళం జిల్లా గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా నైపుణ్యం , క్రీడా స్ఫూర్తిని నింపే ఉద్దేశ్యంతో వైసిపి ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో నేటి నుండి ఈ నెల 10,11 వ తేదీలలో రెండు రోజుల పాటు జిల్లా స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు ప్రారంభంకానున్నాయి. ఆమదాలవలస మండలం రావికంటి పేట లో ఈ పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ. 50 వేలు , రెండవ బహుమతిగా రూ. 30 వేలు , మూడవ బహుమతిగా రూ. 20 వేలు , నాల్గవ బహుమతిగా రూ. 20 వేలు అందించడం జరుగుతుందని ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. పోటీలలో పాల్గొనాలనే ఆసక్తి ఉన్న వారు 9963539264,9640992916 ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు అనంతపురం** అనంతపురం పట్టణం ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాల లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పూర్వ విద్యార్థులు రాజమన్నార్, లక్ష్మీనారాయణ, సుమన్, సూర్య, భాగ్య, మహేశ్వరి మరియు రంగప్ప, నజీర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలకు కెమికల్స్ వాడొద్దు అగ్రికల్చర్ విద్యార్థి - మహేష్



బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల పట్టణంలోని అగ్రికల్చర్ బీటెక్ విద్యార్థులు ఈవీఎల్పి ట్రైనింగ్ లో భాగంగా వివిధ రకాల కూరగాయ మొక్కలను ఆకుకూర మొక్కలను పెంపుదల చేస్తున్నారు మొక్కలు పండించాలంటే కేవలం రైతే కానవసరం లేదు ఇదొక ఫ్యాషన్ గా కూడా చేయవచ్చని విద్యార్థిని లావణ్య అన్నారు బీటెక్ చివరి సంవత్సరం సందర్భంగా తమకు ఈ ట్రైనింగ్ జరుగుతుందని విద్యార్థులు అన్నారు రైతు ఎప్పుడైతే ఎటువంటి కెమికల్స్ కలపకుండా వ్యవసాయం చేస్తాడో అప్పుడు ఎక్కువ మొత్తంలో ఆరోగ్యంతో పాటు లాభం కూడా పొందచ్చని విద్యార్థులు పేర్కొన్నారు అతి తక్కువ ధరలో తమ కళాశాల నందు ఇండోర్ ప్లాంట్స్ లభిస్తాయని విద్యార్థులు వెల్లడించారు ఇండోర్ ప్లాంట్స్ పెంపుదల చేయాలనుకున్న వారు ఎవరైనా ఉంటే తమను సంప్రదించవచ్చని విద్యార్థులు తెలియజేశారు తామంతా ఆరోగ్యంగా జీవించాలంటే ప్రస్తుతం ఉన్న కాలంలో ఎటువంటి కెమికల్స్ లేని ఆకు కూరలు తీసుకోవాలని విద్యార్థులు అన్నారు ఆకుకూరలతో పాటు వివిధ రకాల పూల మొక్కలు కూరగాయల మొక్కలు తమ వద్ద లభిస్తాయని విద్యార్థులు పేర్కొన్నారు రైతులకు పొలంలో మొక్కలు కావాలంటే తమ కళాశాల తరపున అతి తక్కువ ధరకు సరఫరా చేస్తామని విద్యార్థులు తెలియజేశారు

## వైఎస్ఆర్ పార్టీ నూతన కన్వీనర్ గాదే మధుసూదన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన చిన్నగంజాం పార్టీ నాయకులు



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ పర్చూరు** నియోజకవర్గ నూతన కన్వీనర్ గా నియమితులైన గాదె మధుసూదన్ రెడ్డి ని చిన్నగంజాం మండల కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పావులూరు శ్రీ పొలిమేర వీరాంజనేయ దేవస్థానములో ఆయురారోగ్యాలు ప్రసాదించమని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు అనంతరం నూతన కన్వీనర్ మధుసూదన్ రెడ్డి స్వగృహంలో కలసి శుభాకాంక్షలు తెలియజేశారు మండలములోని అన్ని గ్రామ పంచాయతీ లోని గ్రామల పరిస్థితులను వివరించి పార్టీ పటిష్టతకు చేయవలసిన నిర్ణయాలు కార్యక్రమాల గురించి వివరించారు సానుకూలముగా స్పందించిన మధుసూదన్ రెడ్డి నియోజకవర్గంలో నిత్యం అందుబాటలో ఉండి కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు పార్టీ పటిష్టతకు శక్తివంచన లేకుండా పాటు పడతానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు అక్కల చంద్ర రెడ్డి కొండూరి గోవింద్ కొల్లా సుబ్బారావు చౌదిరి నల్లమోపు సుబ్బారెడ్డి కొల్లాటి ఏడుకొండలు పాదర్తి ప్రకాష్ బొడ్డు ఏడుకొండలు మేడికొండ సునీల్ ఆసోది సూరి కుక్కల రవాణారెడ్డి అంకిరెడ్డి షేక్ బాబు వాటుపల్లి రాములు రామారావు షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సూర్యలంక బీచ్ కి పచ్చటి తోరణాలు



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** సూర్యలంక బీచ్ ని పచ్చదనంతో ఆహ్లాదకరంగా అభివృద్ధి చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు బాపట్ల బీచ్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా సూర్యలంక బీచ్ కి రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని కలెక్టర్ చెప్పారు సముద్ర స్థానాలకు అధిక సంఖ్యలో పర్యాటకులు ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించడానికి వస్తుంటారని పేర్కొన్నారు బీచ్ ని అభివృద్ధిపరిస్తే పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు బీచ్ ని పచ్చదనంతో సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు బీచ్ లో ఎకరానికి 160 మొక్కలు చొప్పున 7 ఎకరాల్లో 1120 కొబ్బరి మొక్కలు 10 లక్షల రూపాయలు ఖర్చు చేసి వాటిని నాటేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు మొక్కలను పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి గ్లోరియా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి జిల్లా అటవీ శాఖ అధికారి భీమయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# 17 భారత్ మెట్రో... నయా రికార్డ్...

న్యూఢిల్లీ, జనవరి 9, (న్యూస్ పల్స్)

ప్రపంచవ్యాప్తంగా రెండవ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌తో దేశంగా అవతరించేందుకు భారతదేశం సిద్ధమవుతోంది. అర్బన్ మొబిలిటీలో ప్రధాన మైలురాయిని సాధించడానికి సిద్ధంగా ఉంది. భారత్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్ 1000 కి.మీలకు పెరిగింది. ఇంత పెద్ద నెట్‌వర్క్‌తో, చైనా, అమెరికా తర్వాత ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద మెట్రో రైలు నెట్‌వర్క్ కలిగిన దేశంగా భారతదేశం అవతరించింది. ఈ క్రమంలోనే మెట్రో సేవలను మరింత విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఢిల్లీ మెట్రో మెజెంటా లైన్ పొడిగింపును ప్రధాని నరేంద్ర మోదీ నేడు ప్రారంభించనున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్, ఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ మధ్య నిర్మించిన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల పొడవైన సెక్షన్‌ను కూడా ఆయన ప్రారంభిస్తారు. సాహిబాబాద్, న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల అదనపు ఢిల్లీ సెక్షన్‌ను ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు. కొత్తగా ప్రారంభించే 13 కి.మీ విభాగంలో, ఆరు కి.మీ భూగర్భంలో ఉంది. కారిడార్‌లోని ఆనంద్ విహార్‌లోని ప్రముఖ స్టేషన్‌ను కలిగి ఉంది. భూగర్భంలో నమో భారత్ రైళ్లు నడపడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. వేగవంతమైన పట్టణీకరణ ద్వారా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడంలో అర్బన్ మొబిలిటీ ప్రాముఖ్యత పెరుగుతోంది. ప్రస్తుతం, భారతదేశంలోని 23 నగరాల్లో 993 కిలోమీటర్ల మెట్రో రైలు పరుగులు పెడుతోంది. అదనంగా, మరో 28 నగరాల్లో మరో 997 కిలోమీటర్ల మెట్రో నెట్‌వర్క్ నిర్మాణంలో ఉంది. మెట్రో ప్రాజెక్ట్‌లతో పాటు, భారతదేశం ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్స్ లో కూడా పెట్టుబడి పెడుతోంది. ఇది ప్రధాన నగరాలు, పట్టణ కేంద్రాలను కలుపుతూ ఏకీకృత పట్టణ చలనశీలత పర్యావరణ వ్యవస్థను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రాంతీయ కనెక్టివిటీలో విప్లవాత్మక

## సాంప్రదాయ క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన సీఐ అప్పారావు ఎస్సై లక్ష్మీకాంతం



**ప్రత్తిపాడు ప్రజాజ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు స్థానిక గవర్నమెంట్ హైస్కూల్ ప్రాంగణంలో ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం నేతృత్వంలో గ్రామీణ సాంప్రదాయ క్రీడాపోటీలలు రెండవ రోజు నిర్వహించారు ఆహ్లాదకర వాతావరణంలో సాంప్రదాయ బద్దంగా జరిగిన క్రీడ పోటీల్లో ప్రథమ ద్వితీయ తృతీయ శ్రేణిలకు నగదు బహుమతులతో పాటు మెమెంటోలు అందజేశారు కబడ్డీ పోటీల్లో ప్రథమ విజేతగా ప్రత్తిపాడు టీంకు 10 వేలు ద్వితీయ టీంకు 7వేలు తృతీయ టీంకు 5 వేలు రూపాయలతో పాటు మెమెంటోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు,ఎస్సై లక్ష్మీకాంతం చేతుల మీదుగా విజేతలకు అందజేశారు క్రీడాపోటీలను సజావుగా నిర్వహించిన పిఈటిలకు టీ షర్టు అందజేశారు ఈ సందర్భంగా సిఐ ఎస్సైలు మాట్లాడుతూ క్రీడలు వలన మానసిక ఉల్లాసంతో పాటు శరీర ధృఢత్వానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ప్రజలు కుటుంబ సభ్యులతో గడుపుతూసంక్రాంతి పండుగ జరుపుకోవాలని అన్నారు ముఖ్యంగా యువత పేకాట గుండాట కోడిపందాలు వంటి జూదాల జోలికి వెళ్ళకుండా ఉండాలని తెలిపారు అటువంటి అసాంఘిక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన సాంప్రదాయ క్రీడా పోటీలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎస్సై లక్ష్మీకాంతం అన్నారు

## ముందు చూపుతో బాలలకు కంటి పరీక్షలు




**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాల్యంలోనే వివిధ కారణాలవల్ల కంటి సమస్యలకు లోనవుతున్న చిన్నారులకు మానవత్వంతో మేమున్నామంటూ ఆపన్న హస్తం అందిస్తున్న అఖండ ఫౌండేషన్ అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల జీవితాల్లో చీకట్లు పారదోలేందుకు గురువారం బాపట్ల మున్సిపల్ హై స్కూల్ ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ జె వెంకట మురళి హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మురళి మాట్లాడుతూ మనిషికి నయనం ప్రధానమని బాలల జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చేందుకు అఖండ ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్స్ పరికరాలకు బానిసలు అవుతున్నారని ఈ కారణంగా కంటి సమస్యతోపాటు ఇతర అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని తెలిపారు చిన్నారుల కోసం కంటి వైద్య శిబిరం నిర్వహించి కళ్ళజోళ్ళు కూడా ఉచితంగా పంపిణీ చేయడంపై జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికీ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని ఎవరు ఆపదలో ఉన్నా తాము ముందుంటామని పేర్కొన్నారు ప్రస్తుత కాలంలో టీవీలు మొబైల్స్ వాడకం పెరిగిపోవడంతో చిన్న వయసులోనే కంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు బాలలకు కంటి పరీక్షలతోపాటు కళ్ళజోళ్ళు కూడా ఉచితంగా అందిస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా డి ఎం హెచ్ వో డాక్టర్ విజయమ్మ బాపట్ల ఎమ్మార్వో సలీమా మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ పి టి మాస్టర్ కత్తి శ్రీనివాసరావు అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ ఉపాధ్యక్షులు మామిడి రమేష్ కుమార్ మర్రి అశోక్ చక్రవర్తి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



మార్పులు తీసుకురావాలని భావిస్తోంది ఖీఖీూ.పట్టణీకరణలో ఒక సంచలనాత్మక ఆవిష్కరణ 'వన్ నేషన్ వన్ కార్డ్' కార్యక్రమం. మార్చి 2019లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ (ఔఅఓఅ) ఒకే కార్డుతో మెట్రో, రైలు, బస్సు, ఇతర ప్రజా రవాణా వ్యవస్థల్లో అతుకులు లేని ప్రయాణాన్ని అనుమతిస్తుంది. ఈ చొరవ లక్షలాది మంది ప్రయాణికులకు ప్రజా రవాణాను సులభతరం చేయడం, ఏకీకృతం చేయాలనే ప్రభుత్వ దృక్పథానికి ఉదాహరణ.మెట్రో నెట్‌వర్క్, పట్టణ రవాణా వ్యవస్థలను విస్తరించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలు స్థిరమైన, సమర్థవంతమైన పట్టణ చలనశీలతను ప్రోత్సహించడానికి ఒక పెద్ద దృష్టిలో భాగం. 2025 నాటికి, దాదాపు 2,000 కిలోమీటర్ల మెట్రో రైలు 51 నగరాల్లో పని చేయడం లేదా నిర్మాణంలో ఉండటంతో, భారతదేశం అర్బన్ మొబిలిటీ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్‌గా స్థిరపడుతుంది. పట్టణ వాసులకు వేగవంతమైన రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. భారతదేశం వేగంగా విస్తరిస్తున్న మెట్రో నెట్‌వర్క్, వినూత్న అర్బన్ మొబిలిటీ సొల్యూషన్‌లు నగరాల పనితీరును మారుస్తున్నాయి. సమర్థవంతమైన రవాణా వ్యవస్థను రూపొందించడంపై ప్రభుత్వం దృష్టి సారించడం పట్టణ నివాసితులకు ఉజ్వల భవిష్యత్తును హామీ ఇస్తుంది. ప్రయాణాన్ని వేగంగా, మరింత అందుబాటులోకి తీసుకువస్తుంది. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్ పట్టణ చైతన్యాన్ని పునర్నిర్వచించే దిశగా భారతదేశం ప్రతిష్టాత్మక ప్రయాణం ప్రారంభం మాత్రమే.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను మర్యాద పూర్వకంగా కలిసిన సీనియర్ న్యాయవాదులు హేమాద్రి, రవీంద్ర కుమార్



**గుంతకల్లు జనవరి 9 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** గుంతకల్లు పట్టణ సీనియర్ న్యాయవా దులు,బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి ఎన్. హేమాద్రి మరియు కె.రవీంద్ర కుమార్ గురువారం గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంని మర్యాదకా పూర్వకంగా కలసి సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.టిడిపి నాయకులు యుగంధర్ పాల్గొన్నారు.

## గుత్తి ఇంచార్జ్ నారాయణ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయండి



**ప్రజా జ్యోతి రిపోర్టర్ గుత్తి కృష్ణ** ఈరోజు గుత్తి మండల పట్టణ ముఖ్య నాయకులతో సమావేశమైన గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ ఈ సందర్భంగా నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు గుత్తి పట్టణంమండల పరిధిలో విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ పెద్దలు నిర్దేశించిన సమయంలోనే ఎక్కువ మొత్తంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టాలని అలాగే సభ్యత్వ నమోదు వల్ల కలిగే లాభాలను ప్రజలకు వి వరించాలని నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు..

## రాష్ట్ర సంచార జాతుల ప్రగతిశీల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే, షేక్. ఫాతిమ జయంతి వారోత్సవాలు



**గుంతకల్లు జనవరి 9 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** సావిత్రిబాయి పూలే,షేక్ ఫాతిమా జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచారజాతుల ప్రగతిశీల మహిళా సమైక్య కార్యాలయము నందు భారతదేశపు తొలి మహిళా చదువుల తల్లులు భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు అయినటువంటి సావిత్రిబాయి పూలే, షేక్ ఫాతిమా ల జయంతోత్స వాల సందర్భంగా సావిత్రిబాయిపూలే,షేక్ ఫాతిమా ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్ర సంచార జాతుల ఉపాధ్యక్షులు బొట్టుకుల్లయప్ప,రాష్ట్ర సంచార జాతుల ప్రగతిశీల మహిళా సమైక్య అధ్యక్షురా లు రుద్రాక్షలు ఇంద్ర దేవి పాల్గొని మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం ఆమె చేసిన కృషి నేటి తరం మహిళలకు ఆదర్శనీయ మని, సావిత్రిబాయి పూలే లాంటి పట్టుదల కార్యసాధన నేటి తరానికి ముఖ్యంగా స్త్రీ సాధికారతకు చాలా అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ జానకి, వీరమ్మ, రాధమ్మ, రాయదుర్గం అంజనమ్మ, మనీ,సుంకమ్మ తదితరులు పాల్గొనడం జరిగినది.

## విక్టరీ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు..






**పాతపట్నం జనవరి09, ప్రజా జ్యోతి న్యూస్..** తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విక్టరీ పాఠశాలలో ముందస్తు వేడుకలు కడు వేడుకగా నిర్వహించారు. ముందుగుండా భోగి మంటను డైరెక్టరు అప్పారావు వెలిగించి వేడుక ప్రారంభించారు. తదుపరి పల్లె వాతావరణం ఉట్టిపడేలా విద్యార్థులు తీర్చి దిద్దిన మట్టి ఇల్లు, పాడి పశువులు,కోడి పుంజులు, పాలు పొంగే మట్టి కుండలు తెలుగు సంప్రదాయం ప్రతిబింబించాయి. చిన్నారులు హరిదాసు వేషంలో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ శంకరనారాయణ మాట్లాడుతూ మన సంస్కృతి,సాంప్రదాయాలు మనం ఎక్కడ ఉన్నా మరచిపోకూడదని అన్నారు. మన సంప్రదాయాలలో ఆధ్యాత్మికత,కుటుంబ విలువలు ఉంటాయని డైరెక్టర్ తారకేశ్వర రావు అన్నారు. అనంతరం విద్యార్థిని,విద్యార్థులు సాంస్కృతిక అంశాలు ప్రదర్శించారు. ఈ వేడుకలలో స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# "ధర్మవరం "జాబ్ మేళాకు విశేష స్పందన!






**ప్రతిభ కల వారికి ప్రోత్సాహం!**

**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 9:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో స్వామి వివేకానంద గారి 162వ జయంతి సందర్భంగా ధర్మవరంలోని %జచీదీ% కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో 99 కంపెనీల ప్రతినిధులు యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా జాబ్ మేళాలో పాల్గొన్న యువతీ యువకులతో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు రాలేకపోయినందుకు బాధపడుతున్నానన్నారు. తిరుపతిలో జరిగిన ఘటన గురించి ఫోన్లో వివరించారు. ఒక వ్యక్తి ఉద్యోగం పొందాలంటే ఎక్కడికో వెళ్లి అక్కడ అనేక ఇబ్బందులు ఎదుర్కోవాలని, ఈజాబ్ మేళాలలో అటువంటి ఇబ్బందులు లేకుండా ఉద్యోగం పొందవచ్చున్నారు. నియోజకవ్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మేళాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.ప్రస్తుతంమీకు తక్కువ జీతమని నిరుత్సాహం చెందకుండా ప్రతి ఒక్కరూ ఉద్యోగంలో చేరాలన్నారు. తర్వాత మీ యొక్క స్కిల్స్ ని బట్టి జీతం పెరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని యువత తమ కాళ్ళ మీద తమ నిలబడుకునేందుకు ప్రతి ఒక్కరూ ఒక ఉద్యోగం లోచేరి ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. యువత ఒక లక్ష్యసాధన దిశగా కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టమైనపనికూడా విజయవంత మావుతుందని ఈ దిశగా ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలన్నారు.యువతీ యువకులు మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించుకోవడం ఆనందకరమైన విషయం అన్నారు. అనంతరం మంత్రి కార్యాలయం ఇన్చార్జి కె.హరీష్ బాబు మాట్లాడుతూ. వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆధ్వర్యంలో ఆయన కుమార్తె సంస్కృతి పేరు మీద ఉన్న స%శీ%స్కృతి స్వచ్ఛంద సేవ సంస్థ ట్రస్ట్ ద్వారా ధర్మవరం నియోజకవర్గంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ, యువకుల అందరికీ కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి, అనేటువంటి ఒక సంకల్పంతో రాష్ట్రంలోనే ప్రముఖులైనటువంటి 99 కంపెనీల ప్రతినిధులుతో ఉపాధి కల్పించేటువంటి ఈ జాబ్ మేళాకు నియోజకవర్గ వ్యాప్తంగా 5121 మంది అధిక సంఖ్యలో నిరుద్యోగులు యువతి యువకులు ఇంటర్వ్యూ లో పాల్గొన్నారు అందులో 1668 ఉద్యోగాలు పొందారని అని మంత్రి కార్యాలయం ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న కంపెనీ హెచ్ఆర్ లందరికీ మొమెంటులు అందించడం జరిగింది. తదనంతరం ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ ఈ జాబ్ నెలకి దాదాపు 99 కంపెనీస్ హాజరయ్యాయని, ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశామని, రాబోయే రోజులలో మరిన్ని జాబ్ మేళాల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అలాగే జిల్లాల్లో జరుగుతున్నటువంటి స్కిల్ హబ్ లలో ప్రస్తుత టెక్నాలజీ తో ఉన్నటువంటి శిక్షణలు అందజేసి ఉపాధి కల్పిస్తామని తెలియజేశారు.

## ఆకట్టుకున్న సంక్రాంతి ముగ్గుల పోటీలు....



**ధర్మవరం జనవరి 9:** పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు, సాయి నగర్ లో గల శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో, శ్రీ షిరిడి సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అధ్యక్షులు వీరనారాయణ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలోగురువారం సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అధ్యక్షుడు వీరనారాయణ మాట్లాడుతూ ఈ పోటీల్లో 20 మంది మహిళలు పాల్గొనడం జరిగిందని, ముగ్గుల పోటీలలో ప్రతిభ ఘనపరిచిన వారికి బహుమతులు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో మొదటి బహుమతి ప్రసన్నలక్ష్మి, ద్వితీయ బహుమతి పావని, తృతీయ బహుమతి కళావితులకు ఆలయ కమిటీ ప్రతినిధులు బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టిసి నారాయణరెడ్డి కోశాధికారి జయ సూర్యనారాయణ, డైరెక్టర్లు సూర్యప్రకాశ్, తబ్బ్యాల్ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కె. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందం పర్యటన




**ధర్మవరం జనవరి 9:** ధర్మవరం పట్టణంలోని స్థానిక కె. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 8, 9 తేదీలలో అంటే బుధ మరియు గురువారం రోజులలో నేషనల్ అసెస్ మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (NAAC) బృందం పర్యటించింది. డా.జె.సదాశివ భట్ "న్యాక్ ఛైర్ పర్సన్",డా.అనిల్ ఓజా "కో-ఆర్డినేటర్", డా.బాబన్ తైవాడే "మెంబరు"గా న్యాక్ బృంద సభ్యులుగా విచ్చేశారు. ఎన్.సి.సి కేడేట్ల ఘన స్వాగతంతో కార్యక్రమం మొదలైంది. గత ఐదేళ్ళలోని కళాశాల అభివృద్ధిని, విద్యా కార్యకలాపాలను న్యాక్ సభ్యులకు ప్రిన్స్ పాల్ డా. కె. ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. న్యాక్ ప్రమాణాలతో కళాశాలలో వున్న మౌలిక వసతులు, బోధన, పరిశోధన వంటి అంశాలతో పాటు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు , పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసి వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రభాకర్ రెడ్డి గారు , ఐక్యుయేసి కో-ఆర్డినేటర్ ఏ.కిరణ్ కుమార్, న్యాక్ కో-ఆర్డినేటర్ ఎస్.పావని , ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు. ఎగ్జిట్ మీటింగ్ తో న్యాక్ బృంద సభ్యుల పర్యటన ముగిసినట్లుగా ప్రిన్సిపాల్ డా కె.ప్రభాకర్ రెడ్డి గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు.

## త్యాగరాజ ఆరాధనోత్సవాలు లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి





**బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారి ప్రవచనం - 3 వ రోజు**

**తూర్పుగోదావరి జిల్లా జనవరి 09**
అనపర్తి శ్రీ శారదా సంగీత కళా సమితి వారి 26వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాల ఏడవ రోజు శ్రీ సబ్బెళ్ళ అమ్మిరెడ్డి , ఎం.డి., అమ్మిరెడ్డి ఆయిల్స్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖ ప్రవచనకర్త ఆర్షధర్మోపన్యాసకేసరి, బ్రహ్మతత్వార్థనిధి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారు "త్యాగరాజు-రామభక్తి" అనే అంశంపై మూడవ రోజు వారి ప్రసంగాన్ని కొనసాగిస్తూ త్యాగరాజ కీర్తనలలోని మరిన్నివిశేషాలను ప్రేక్షకులకు వివరించి రంజింపచేసారు. కలియుగంలో భక్తిమార్గాన్ని అనుసరించవలసిన ఆవశ్యకతను, ఆర్ష ధర్మ ఆచరణ ప్రాముఖ్యతను ఉదాహరణలతో ప్రవచించి భక్తులకు మార్గనిర్దేశం చేసారు. మాజీ శాసనసభ్యులు శ్రీ సత్తి సూర్యనారాయణరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ఈరోజు కార్యక్రమాలను ప్రారంభించారు కార్యక్రమానంతరం బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ని శ్రీ సబ్బెళ్ళ అమ్మిరెడ్డి , గోశాల ధర్మారెడ్డి గార్లతో కలసి సన్మానించారు. శ్రీ కర్రి ధర్మారెడ్డి (గోశాల) గారుఅతిథిగా హాజరైన ఈ కార్యక్రమానంతరం రాష్ట్ర పామాయిల్ రైతుల సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ సత్తి రామారెడ్డి, శ్రీమతి మాలతి దంపతుల వితరణతో సభకు విచ్చేసిన అందరికీ ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో సమితి అధ్యక్షులు తమలంపూడి చిన్న ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, కార్యదర్శి రఘునాథరెడ్డి ,సమితి సభ్యులు కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి(సక్కు), మారెళ్ళ ఫణి కుమార్, బివివి రమణ, ఫణి కుమార్ ,కొవ్వూరి వెంకటరెడ్డి, కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, వెంకట మునీశ్వర్ రెడ్డి, కర్రి వెంకటరెడ్డి, పాలి ఆంజనేయులు, సత్తి రామారెడ్డి, తాడి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## ఫంక్షన్ హల్ ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా జనవరి 09:** బిక్కవోలు మండలం ఉల్లపల్లిలో 48 లక్షల రూపాయలు CSR నిధులతో నిర్మించిన ఫంక్షన్ హల్ ను ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అధికారులు, అనపర్తి నియోజకవర్గ NDA నాయకులు,బిక్కవోలు మండల NDA నాయకులు, ఉల్లపల్లి గ్రామ NDA నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి తొక్కిసలాట ఘటన బాధాకరం...

- గాయపడిన వారికి మెరుగైన వైద్యం
- ఎం.ఎస్.రాజు, టీటీడీ బోర్డు మెంబర్



**అనంతపురం జనవరి 9:** తిరుపతిలో భక్తుల తొక్కిసలాటలో నలుగురు భక్తులు మృతిచెందారు అనే వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. వైకుంఠ ఏకాదశి టిక్కెట్లు జారీలో ఎక్కడో పొరపాటున ఈ ప్రమాదం జరిగిందని అంచనా వేస్తున్నాము. టిక్కెట్లు అయిపోతాయేమోనని భక్తులు మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటనలో 25మంది అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఇప్పటికే అధికారులను ఆదేశించాం. సహాయక కార్యక్రమాలు జరుగుతున్నాయి. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందుతోంది. భక్తులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సామాన్యులకు పెద్దపీట వేస్తూ టిక్కెట్లు జారీ జరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం. 9రోజుల పాటు టిక్కెట్లు ఇచ్చేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ కొంత మంది సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడంతో భక్తులు ఆందోళనకు గురైనట్లు తెలుస్తోంది. ఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తాం. మృతిచెందిన వారికి సంతాపాన్ని తెలియజేస్తున్నాను

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, సబ్బులు,స్వీట్స్ అందచేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి





**తూర్పుగోదావరి జిల్లా జనవరి 09:** అనపర్తి పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులకు మరియు ఇతర సిబ్బంది గత సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి పెంచిన జీతాలు దాదాపుగా 19 లక్షల రూపాయలు పారిశుధ్య కార్మికులకు మరియు ఇతర సిబ్బందికి అందించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. అంతేకాకుండా రిటైర్డ్ అయి మూడుసంవత్సరాలు అవుతున్నా పారిశుధ్య కార్మికురాలు శ్రీమతి పుట్టునూరి సింహాచలం కి పీఎఫ్ ఇంతవరకు అందలేదు. అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కృషితో ఆమెకు రావాల్సిన పిఎఫ్ లక్ష 20 వేల రూపాయలు జమ కావడం జరుగుతుంది.అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేసిన శ్రీమతి పుట్టునూరి సింహాచలం. సంక్రాంతి సందర్భంగా దుస్తులు, సబ్బులు,స్వీట్స్ లను పారిశుధ్య కార్మికులకు అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల NDA నాయకులు, అనపర్తి టౌన్ NDA నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి సంఘటనకు పూర్తి బాధ్యత టీటీడీచైర్మన్ టీటీడీ ఈవో దే..

ఇద్దరిని విధుల నుంచి తొలగించాలి.
మృతుల కుటుంబాలకు ఒక్కొక్క రికి ఒక కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి.
రాజకీయ బ్రోకర్ లకు ఉన్నత పదవులు ఇవ్వడం ప్రభుత్వంమంచిది కాదు..
భక్తుల భద్రత కు ప్రాధాన్యత ఇవ్వండి.
కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని
డా. పోతుల నాగరాజు, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, డిమాండ్.



**అనంతపురం జనవరి 9:** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం అయిన కలియుగ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం జరిగిన ఏర్పాట్లలో పాలక మండలి వైఫల్యం వల్ల సామాన్య భక్తులు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఏర్పాడింది. ందీనికి పూర్తిగా టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు ముఖ్య పరిపాలన అధికారి కే శ్యామలరావుబాధ్యత వహించాలి. అని ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పోతుల నాగరాజు అన్నారు వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వెంటనే వారిని తొలగించి వారు చేసిన పనికి వారిపై క్రిమినల్ చర్యలు కూడా చేపట్టాలని డిమాండ్ చేస్తున్నా. అదే విధంగా టీటీడీ ని రాజకీయ కార్యక్రమాలకు, ఆర్థిక దోపిడీ కి కాకుండా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, వారి భద్రత కు పటిష్ట మైన చర్యలు తీసుకోవాలని ఈ పరిణామాల పై కేంద్రం జోక్యం చేసుకోవాలని కేంద్ర హెూం శాఖ మంత్రి కి ఆర్ పి ఎస్ అధ్యక్షులు పోతుల నాగరాజువిజ్ఞప్తి చేస్తున్నాము.

# రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా చేనేత ఎగ్జిబిషన్లు





- మంత్రి సవిత వెల్లడి
- నీచే హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్ పోను ప్రారంభించిన మంత్రి
- నేతన్నలకు 365 రోజులు పని కల్పించడమే లక్ష్యం
- సంక్రాంతికి చేనేత వస్త్రాలు ధరించుదాం :
- మంత్రి సవిత పిలుపు

**విజయవాడ : జనవరి 9:** రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కలిగించేలా ప్రతి నెలా ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి, బీసీ మరియు ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. ఎగ్జిబిషన్లు, ఎక్స్ పోలు నిర్వహణతో చేనేత వస్త్రాలు విక్రయాలు పెరిగాయాని మంత్రి తెలిపారు. గురువారం ఆమె విజయవాడ నగరంలోని ఓ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్ పోను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్స్ పో లో ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి, ఏ రాష్ట్రం నుంచి వచ్చారు...అమ్మకాలు ఎలా జరుగుతున్నాయి..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ఎంతో కీలకమైన చేనేతకు సీఎం చంద్రబాబు అండగా ఉంటున్నారన్నారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించడానికి రాష్ట్రంలోనూ, దేశ విదేశాల్లోనూ చేనేత ఎక్స్ పోలు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. దీనివల్ల చేనేత వస్త్రాల అమ్మకాలు పెరుగుతున్నాయన్నారు. ప్రతి నెలా చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ వీవర్స్ సర్వీస్ సెంటర్, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడలో నీచే హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్ పోను నిర్వహిస్తున్నామన్నారు. వారం రోజుల పాటు నిర్వహించే ఈ ఎక్స్ పోలో 49 స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంతో పాటు తెలంగాణ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, జార?ండ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మధ్యప్రదేశ్, జమ్మూ కశ్మీర్, బీహార్ కు చెందిన 49 మంది చేనేత కార్మికులు, సొసైటీలు స్టాళ్లు ఏర్పాటు చేశాయన్నారు. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన కేంద్ర చేనేత, జౌళి శాఖ మంత్రి దృష్టికి రాష్ట్రంలో చేనేత కార్మికుల సమస్యలను తీసుకెళ్లినట్లు మంత్రి వెల్లడించారు.

**చేనేతతో సంక్రాంతిని చేసుకుందాం...**

చేనేత వస్త్రాలు తెలుగు సంప్రదాయానికి ప్రతీక అని మంత్రి సవిత తెలిపారు. రాబోయే సంక్రాంతికి ప్రజలంతా చేనేత వస్త్రాలు కొనుగోలు ధరించాలని పిలుపునిచ్చారు. తెలుగింటి పెద్దపండగ సంక్రాంతిని చేనేతతో జరుపుకుందామన్నారు పండగను. చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి నేతన్నలకు అండగా నిలవాలని మంత్రి సవిత కోరారు.

**365 రోజులూ పని కల్పిస్తాం..**

చేనేత కార్మికులకు గౌరవ ప్రదమైన జీవనం కల్పించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. నీచే హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్ పో సందర్శించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడారు.




రాష్ట్రంలో ఉప్పాడ జమధాని చీరలు, మంగళగిరి చీరలు, వెంకటగిరి చీరలు, ధర్మవరం పట్టు చీరలు...ఇలా రాష్ట్రంలో 35 రకాల నాణ్యమైన చేనేత వస్త్రాలను నేతన్నలను తయారు చేస్తున్నారన్నారు. ఇలా తయారు చేస్తున్న చేనేత వస్త్రాలకు కేంద్ర ప్రభుత్వ సంస్థ వీవర్స్ సర్వీస్ సెంటర్, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. చేనేతకు చంద్రబాబు పాలన ఎప్పుడూ స్వర్ణయుగమేనని మంత్రి తెలిపారు. గడిచిన 6 నెలల కాలంలో మూడు ఆప్కో షోరూమ్ లను ఏర్పాటు చేశామన్నారు. త్వరలో మరికొన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆప్కో ఎండీ పావనమూర్తి, వీవర్స్ సర్వీస్ సెంటర్ డీడీ సాహూ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి కి పటిష్ట బందోబస్తు

దేవాలయాలు, పరిసరాలలో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసుల చర్యలు

దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా...

ప్రత్యేక పోలీసు బృందాలు మొహరింపులి

లిజిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం జనవరి 9:** వైకుంఠ ఏకాదశి రోజైన శుక్రవారం... జిల్లాలోని దేవాలయాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని లిజిల్లా ఎస్పీపి.జగదీష్ అన్నారు. దేవాలయాలు, పరిసరాలలో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఆయా పోలీసులు చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బందోబస్తు విధుల కోసం పోలీసు సిబ్బందిని కేటాయించామన్నారు. భక్తులు అసౌకర్యానికి గురి కాకుండా ఏర్పాట్లు చేసుకునే విధంగా దేవాలయ కమిటీలకు సూచించామన్నారు. భక్తులు తాకిడి అధికంగా ఉన్న దేవాలయాల వద్ద బ్యారికేడింగ్, క్యూ మెయింటేనెన్స్ తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దేవాలయాలు, పరిసరాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా బందోబస్తుతో పాటు ఆయా పరిసరాలలో దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేశామన్నారు. గస్తీ పెంచామన్నారు. మొబైల్ సెక్యూరిటీ హ్యాండ్ హెల్డ్ డివైస్ (పాపిల్లాన్ మొబైల్ డివైస్) ద్వారా అనుమానితులను చెక్ చేయనున్నారని ఎస్పీ పి జగదీష్ తెలిపారు

## ఉగ్రన్న యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన పువ్వాడి

**కనిగిరి జనవరి 9 :** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో సంక్రాంతి సంబరాల్లో






భాగంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్రన్న యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంటును గురువారం పామూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ప్రారంభించారు.మొదటి బహుమతి టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు 50, 116, ద్వితీయ బహుమతి ఎల్ ఎన్ పురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు 35,116, తృతీయ బహుమతి శ్రీ బాలాజీ జ్యువెలర్స్ ప్రోప్రైటర్ అల్లు శ్రీనివాసులు 20,116 రూపాయలు, స్పోర్ట్స్ కిట్ ను ప్రముఖ వ్యాపారవేత్త యారవ శ్రీనివాసులు, టోర్నమెంట్ షీల్డ్ షేక్ ఖాజా రహంతుల్లా, ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ షీల్డ్ ఆర్ఆర్ రఫీ, మ్యాన్ ఆఫ్ ది సీరియస్ మోబినా మౌలాలి బహుమతులను ప్రకటించారు. క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో యారవ శ్రీనివాసులు, దేవరపు మాల్యాద్రి, షేక్ ఖాజా రహమతుల్లా, పందిటి హరీష్, మెంటా నరసింహారావు, జనసేన జిల్లా కార్యవర్గ సభ్యులు యలమందల రహీముల్లా, జనసేన మండల నాయకులు షేక్ సందాని, తదితర టిడిపి శ్రేణులు, క్రికెట్ టీమ్స్ పాల్గొన్నారు.

## బాధితుడికి అండగా ఉంటాం -మంత్రి సవిత

**పెనుగొండ జనవరి 9 :** సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం కోడేకొండ్ల రామాపురం వద్దవ్యాన్ ఢీకొట్టడంతో 14 గొర్రెలు మృతి చెందగా, గొర్రెల కాపరి తీవ్రంగా గాయపడిన ఘటనపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత స్పందించారు. ప్రమాదంపై జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తోను, పశు సంవర్ధక శాఖ జేడీ సుభదాస్ తోను మంత్రి సవిత ఫోన్ లో మాట్లాడారు. క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రమాద ఘటనపై నివేదిక అందివ్వాలని స్పష్టం చేశారు. క్షతగాత్రుడు ఓబులపతి కుటుంబ సభ్యులతోనూ మంత్రి సవిత ఫోన్ లో మాట్లాడారు. అండగా ఉంటామని, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.





# రాప్తాడు లో అన్ని గ్రామాలకు రోడ్డు వేస్తాం





రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

పేరూరు చెరువుపై మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తాం

**అనంతపురం జనవరి 9:** రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల సమస్యలు లేకుండా చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం, నసనకోట పంచాయతీ, ముత్యాలంపల్లి గ్రామం నుంచి వెంకటాపురం వరకు జరుగుతున్న పనుల్ని పరిటాల శ్రీరామ్ తో కలసి ఆమె పరిశీలించారు. సుమారు నాలుగున్నర కిలోమీటర్ల మేర ఉన్న ఈ మార్గంలో 75లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పనుల్ని చేపట్టారు. ఇప్పటికే పనులు దాదాపుగా పూర్తైన నేపథ్యంలో రోడ్డు నాణ్యతను వారు పరిశీలించారు. అలాగే ముత్యాలంపల్లి గ్రామంలో కీ శే పరిటాల రవీంద్ర గారు నిర్మించిన కమ్యూనిటీ భవణానికి మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు కోరగా పరిశీలించి మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ తో పాటు స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడవద్దన్నారు. ఎగువపల్లి నుంచి పి.ఆర్.కొట్టాల వరకు ఉన్న రోడ్డు మరమ్మతులకు గురైన నేపథ్యంలో దాదాపు 2.70కోట్లతో త్వరలోనే నిర్మాణ పనులు చేపడుతున్నట్టు పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మరోవైపు పేరూరు ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న చెరువును వారిరువురు స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. ఇక్కడ ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. బోయలు, కురుబలు, ముస్లింలు, బలిజలు తమ ఆరాధ్యంగా ఉన్న వాల్మీకి, కనకదాసు, టిప్పు సుల్తాన్, శ్రీకృష్ణదేవరాయలు, అంబేద్కర్ విగ్రహాల్ని ఏర్పాటు చేయాలని పరిటాల శ్రీరామ్ గారిని, ఎమ్మెల్యే పరిటాల సునీతను కోరారు. అలాగే పార్క్ తరహాలో అభివృద్ధి చేస్తే చిన్న పాటి పర్యాటక కేంద్రంగా ఉంటుందన్నారు. దీనిపై పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన



ప్రతిపాదనలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ఐదేళు ్లగా గ్రామాల్లో రోడ్ల సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. అన్ని ప్రాంతాల్లో రోడ్లకు మోక్షం వచ్చిందన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఇంకా చాలా ప్రాంతాల్లో రోడ్లు వేయాల్సి ఉందని.. ప్రధాన్యత వారిగా పనులు చేపడుతామని ఎమ్మెల్యే సునీత తెలిపారు....

# డాకూ మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దు



బాలక్రిష్ణ అభిమాన సంఘాలతో కలిసి ప్రకటించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

తిరుపతిలో 6మంది భక్తులు మృతి చెందడం చాలా బాధాకరం.. దగ్గుపాటి

దూర ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు క్షమించాలి.. గౌస్ మోద్దీన్

**అనంతపురం జనవరి 9:** అనంతపురంలో గురువారం సాయంత్రం జరగాల్సిన సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దైంది. ఈ మేరకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు అభిమాన సంఘం నాయకులు గౌస్ మోద్దీన్, జగన్, శ్రీధర్ రాయల్ ఈ విషయాన్ని ప్రకటించారు. గురువారం ఉదయం ప్రీ రిలీజ్ ఈవెంట్ స్థలం వద్దకు ఎమ్మెల్యే దగ్గుపాటి తో పాటు అభిమాన సంఘాలు, ఇతర టిడిపి నాయకులంతా వచ్చి ఈ ప్రకటన చేశారు. తిరుపతి ఘటన నేపథ్యంలో హీరో బాలకృష్ణతో పాటు మంత్రి నారా లోకేష్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం నగరంలో ఎంతో భారీ ఎత్తున ఏర్పాట్లు జరిగాయని... అయితే తిరుపతి ఘటన నేపథ్యంలో ఈవెంట్ రద్దు చేసినట్లు తెలిపారు. తిరుపతి ఘటనలో ఆరు మంది భక్తులు చనిపోవడం చాలా బాధ కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి బాధాకరమైన పరిస్థితుల్లో సినిమా ఈవెంట్ రద్దు చేసుకున్నట్లు ఆయన వివరించారు. సినిమా రిలీజ్ తర్వాత మరో కార్యక్రమం గురించి త్వరలోనే చిత్ర యూనిట్ ప్రకటిస్తుందని తెలిపారు. అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఎక్కడికక్కడ ఆగిపోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. మరోవైపు బాలకృష్ణ అభిమాన సంఘం నాయకుడు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్ మోద్దీన్ మాట్లాడుతూ.. అనంతపురంలో జరగబోయే ఈవెంట్ కోసం కనివిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేశామన్నారు. అయితే ఇంతలోనే తిరుపతి ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. ఇలాంటి సంఘటన నేపథ్యంలో ఈవెంట్ రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సూచన మేరకే నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే అభిమానులు క్షమించాలని ఆయన అన్నారు. అభిమానులు ఎవరు అనంతపురం రావద్దని గౌస్ మోద్దీన్ విజ్ఞప్తి చేశారు. మరోవైపు బాలకృష్ణ అభిమాన సంఘం నాయకుడు జగన్ మాట్లాడుతూ హీరో బాలకృష్ణ సినీ కెరియర్ కు 50 ఏళ్లు పూర్తయిన తర్వాత వస్తున్న సినిమా కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయన్నారు. బాలకృష్ణ హ్యాట్రిక్ విజయాల తర్వాత ఈ సినిమా వస్తుండడంతో అభిమానుల్లో చాలా సంతోషం ఉండేదని అన్నారు. అందుకే అనంతపురంలో ఈవెంట్ కోసం భారీ ఎత్తున ఏర్పాట్లు చేశామన్నారు. ఓవైపు పోలీసులు, మరోవైపు అభిమాన సంఘం నాయకులు, ఇంకో వైపు చిత్ర యూనిట్ పెద్ద ఎత్తున ఈవెంట్ కోసం ఏర్పాట్లు చేశారన్నారు. కానీ ఇంతలోనే తిరుపతి ఘటన జరగడంతో బాలకృష్ణ ఈవెంట్ ను రద్దు చేస్తున్నట్లు చెప్పారన్నారు. ఈవెంట్ రద్దైన విషయం కంటే తిరుపతిలో జరిగిన ఘటన చాలా బాధ కలిగించిందని జగన్ అన్నారు. బాలకృష్ణ లోకేష్ ఎంతో గొప్ప మనసుతో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నారని.. బాలకృష్ణ ఎంతో దైవభక్తి గల వ్యక్తని జగన్ గుర్తు చేశారు. మరోసారి అనంతపురంలో ఇలాంటి ఈవెంట్ జరుగుతుందని.. అభిమానులు ఎవరు నిరుత్సాహ పడవద్దని సూచించారు. త్వరలోనే అనంతపురంలో మరో భారీ ఈవెంట్ నిర్వహిస్తామని జగన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, టిడిపి రాష్ట్ర నాయకులు గడ్డం సుబ్రమణ్యం, బుగ్గయ్య చౌదరి, గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి నాయకుడు రాంప్రసాద్, బాలకృష్ణ అభిమాన సంఘం నాయకుడు చిరంజీవి టిడిపి నాయకులు, నందమూరి బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# స్వెటర్లు, సాక్స్ ధరించి నిద్రపోతున్నారా?



చలికాలంలో వాతావరణం చల్లగా ఉండటం వల్ల రాత్రిళ్లు చలి తీవ్రంగా ఉంటుంది. దీంతో వెచ్చగా ఉండేందుకు చాలా మంది స్వెటర్లు, సాక్స్ వంటి దళసరి వస్త్రాలు ధరించి నిద్రిస్తుంటారు. అయితే ఈ పద్ధతి ఆరోగ్యానికి ప్రమాదకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా ఇలా నిద్రించడం వల్ల గుండె ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందట. చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడానికి రకరకాల పద్ధతులను అనుసరిస్తాం. వెచ్చగా ఉండటానికి దళసరి బట్టలు ధరించడం, స్వెటర్స్, సాక్స్‌లు వంటివి ధరించడం చేస్తుంటాం. అయితే కొంత మంది మాత్రం రాత్రిపూట స్వెటర్లు, సాక్స్‌లతో నిద్రపోతుంటారు. వెచ్చగా నిద్రపోవడానికి ఈ విధానం సౌకర్యవంతంగా అనిపించవచ్చు. కానీ స్వెటర్లు, సాక్స్‌లతో నిద్రించే అలవాటు ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. చలికి దూరంగా ఉండాలంటే వెచ్చటి బట్టలు వేసుకుని పడుకోవడం మంచిదని కాదని హెచ్చరిస్తున్నారు. మనం నిద్రపోతున్నప్పుడు శరీరం ఒక ప్రత్యేక పద్ధతిలో పనిచేస్తుంది. వెచ్చని దుస్తుల్లో నిద్రిస్తున్నప్పుడు ఈ ప్రక్రియకు ఆటంకం కలుగుతుంది. ఇది వివిధ శారీరక సమస్యలకు దారి తీస్తుంది. చలి నుంచి బయటపడేందుకు స్వెటర్లు, సాక్స్‌లతో నిద్రించే అలవాటు చర్మం, రక్త ప్రసరణ, నిద్ర నాణ్యతను ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట స్వెటర్‌తో నిద్రపోవడం వల్ల గుండె జబ్బులను ఆహ్వానించడమే అవుతుంది. నిజానికి ఉన్ని వస్త్రాల్లో దట్టమైన ఫైబర్స్ ఉంటుంది. ఇది శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తుంది. రాత్రిపూట శరీర ఉష్ణోగ్రతతో పాటు వెచ్చగా ఉండటానికి ఉన్ని బట్టలు ధరిస్తే.. అధిక శరీర వేడి కారణంగా మధుమేహం, గుండె జబ్బు రోగులకు హానికరం. చలికాలంలో శరీరంలో ఉండే రక్తనాళాలు కుచించుకుపోయి చిన్నవిగా మారతాయని వైద్యులు చెబుతున్నారు. అదే ఉన్ని బట్టలు ధరించి నిద్రిస్తున్నప్పుడు, శరీరం వేడిగా మారుతుంది. ఇలా వేడెక్కడం వల్ల విశ్రాంతి లేకపోవడం, భయం, తక్కువ రక్తపోటు వంటి సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే కాటన్ దుస్తులు ధరించి రాత్రిళ్లు నిద్రపోవాలి. ఇది శరీర ఉష్ణోగ్రతను సాధారణంగా ఉంచుతుంది. రాత్రి బాగా నిద్రపడుతుంది. ఉన్ని వస్త్రాలు శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. కాబట్టి, స్వెటర్లు, సాక్కులు ధరించి నిద్రిస్తే, చెమట అధికంగా పట్టవచ్చు. చెమట వల్ల చికాకు, దురద, అలెర్జీలకు కూడా వస్తాయి. పొడి చర్మం ఉన్నట్లయితే, ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంటుంది. కాబట్టి రాత్రిపూట ఇలాంటి దుస్తులకు దూరంగా ఉండటం మంచిది. మంచి నిద్ర కోసం చలికాలంలో పడుకునే ముందు గది ఉష్ణోగ్రతను 10-20 డిగ్రీలు ఉంచడం వల్ల నిద్ర బాగా పడుతుంది. అంతేకాకుండా దళసరి వస్త్రాలు ధరించడానికి బదులు కాటన్ దుస్తులు ధరించవచ్చు. అలాగే నిద్రపోయే ముందు యోగా చేస్తే.. ఒత్తిడిని తగ్గించి కమ్మని నిద్రవచ్చేలా ప్రేరేపిస్తుంది.

## ఎర్రచందనం ఆరోగ్య ప్రయోజనాలు



ఎర్ర చందనంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ వంటి లక్షణాలు పుష్కలంగా నిండివుంటాయి. ఎర్ర చందనం కలపతో విలావంతమైన ఫర్నీచర్ తయారు చేస్తారు. ఖరీదైన బొమ్మలు, సంగీత వాయిద్యాలను తయారు చేస్తారు. ఔషధాల తయారీలోనూ ఎర్ర చందనాన్ని ఉపయోగిస్తున్నారని ఆయుర్వేద ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ఆయా లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. ఎర్ర చందనం చర్మ సమస్యల నుంచి కాపాడుతుంది. చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది. శరీరంలో మంట, అధిక దాహం సమస్యలకు ఎర్ర చందనం చెక్ పెడుతుంది. దీర్ఘకాలిక దగ్గు, జలుబు ఎర్ర చందనంతో నయం అవుతుంది. నిపుణుల సూచన మేరకు ఎర్రచందనం వాడకంతో మధుమేహాన్ని నయం చేస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్ట్రిటిస్ సమస్యకు చికిత్స చేస్తుంది. ఇది నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కంటి వ్యాధులకు సహాయపడుతుంది. ఇది క్యాన్సర్‌తో పోరాడటానికి కూడా సహాయపడుతుంది. ఇది అల్సర్ల నుంచి రక్తస్రావం కాకుండా నివారిస్తుంది. జుట్టు ఆరోగ్యానికి, పెరుగుదలకు సహాయపడుతుంది. శరీరానికి మంచి కూలింగ్ ఏజెంట్‌గా ఉపయోగపడుతుంది. ఎన్నో రకాల చర్మ సమస్యలను నయం చేయడంలోనూ ఎర్ర చందనం సహాయపడుతుంది. ఇది వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. ఎర్ర చందనంలోని యాంటీబయాటిక్ లక్షణాలను కలిగి ఉన్నందున ఇది పరాన్నజీవి సంక్రమణను నిరోధించగలదు. పాము కాటుకు, తేళ్లు కుట్టిన వాటికి లేపనంగా ఉపయోగించవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ఇకపోతే, ఎర్ర చందనంలో పలు రకాల ఖనిజాలు కూడా ఉన్నాయి. ఎర్రచందనం కాపర్, యురేనియం, స్ట్రోంటియం, కాడ్మియం, జింక్ వంటి ఖనిజాలను కలిగి ఉన్నందున ఎర్రచందనం అనేక లక్షణాలను కలిగి ఉంటుంది. ఇవి గాయాలను నయం చేయడానికి, రక్తం గడ్డకట్టడానికి, థైరాయిడ్ పనితీరుకు, మీ శరీరం ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేయడానికి, నరాల కణాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడతాయి.


## బరువు తగ్గాలనుకుంటున్నారా?



బరువు తగ్గాలంటే గంటల తరబడి కసరత్తులు చేయడం మాత్రమే కాదు.. తీసుకునే ఆహారంపై కూడ శ్రద్ధపెట్టాలి. ముఖ్యంగా ఆహారం అంటే తినే పదార్థాలు మాత్రమే కాదు తాగే డ్రింక్స్ కూడా ఈ లిస్టులో చేర్చాలి. డ్రింక్స్ లో అధికమొత్తంలో క్యాలరీలు ఉంటాయి. ఇవి ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపడంతోపాటు బరువు తగ్గకుండా అడ్డుకుంటాయి. నేటి కాలంలో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న లైఫ్‌స్టైల్ సమస్య అధిక బరువు. దీని నుంచి బయటపడాలంటే తక్కువ కేలరీల ఆహారాలు తినడం మాత్రమే కాదు తగిన వ్యాయామం కూడా చేయాలి. అయితే ఇందులో ఆహారం పాత్ర కీలకం. ఆహారంతోపాటు జీవనశైలి, భోజన సమయాలు, ఆహార పరిణామం, జీవక్రియ వంటి ఇతర విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి. బరువు తగ్గేక్రమంలో చాలా మంది డ్రింక్స్‌ను విస్మరిస్తుంటారు. ఇది తెలియకుండానే బరువు తగ్గే విధానాన్ని అడ్డుకుంటుంది. బరువు తగ్గడానికి ప్రయత్నించేవారు ఈ కింది పానీయాలను అస్సలు ముట్టుకోకూడదు. బరువు తగ్గడానికి ప్రయత్నించేటప్పుడు పండ్ల రసాలు అస్సలు తాగకూడదు. పండ్ల రసాలలో ఫైబర్ ఉండదు. పూర్తి కేలరీలు, చక్కెర ఉంటాయి. అందువల్ల ద్రవాలకు పండును యథాతథంగా తినడం మంచిది. కార్బోనేటేడ్ పానీయాలు పోషకాహారం లేనివి. ఇందులో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఇందులో సోడా ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. ఆల్కహాల్ పానీయా తక్కువ పోషకాలు, ఎక్కువ కేలరీలను కలిగి ఉంటాయి. దీనితో పాటు, చిప్స్ ఇతర రుచికరమైన స్నాక్స్ తీసుకోవడం వల్ల మొత్తం కేలరీల సంఖ్య పెరుగుతుంది. అలాగే టీ, కాఫీ వంటి కెఫీన్ అధికంగా ఉండే పానియాలకు దూరంగా ఉండాలి. వీటిల్లో అధిక మోతాదులో కెఫీన్‌తోపాటు ఇతర ఉద్దీపనలు హృదయ స్పందన రేటు, రక్తపోటును పెంచుతాయి. ఎనర్జీ డ్రింక్స్ కూడా చక్కెర, అనవసరమైన కేలరీలతో నిండి ఉంటాయి.

## థైరాయిడ్ ఉంటే గర్భం దాల్చలేమా?

థైరాయిడ్ ఉన్నవారు అదే పనిగా ఒకే డోస్ మెడిసిన్ తీసుకుంటూ ఉండకూడదు. ప్రతి ఆరు వారాలకు ఒకసారి టెస్టు చేయించి.. వైద్యుల సలహా మేరకు డోస్ మారుస్తూ ఉండాలి. థైరాయిడ్ మాత్ర పరగడపును వేసుకోవాలి. అది వేసుకన్న తర్వాత అరగంట వరకు ఏమీ తాగకూడదు.. తినకూడదు. అయితే థైరాయిడ్ ఉంటే గర్భం దాల్చడం కష్టమవుతుందా? థైరాయిడ్ అనేది హార్మోనుల సమస్య. స్త్రీలు ఈ సమస్యతో సతమతం అవుతూ ఉంటారు. మెడిసిన్ క్రమం తప్పకుండా తీసుకుంటే ఎలాంటి సమస్యా ఉండదు. థైరాయిడ్ ఉంటే గర్భం దాల్చరు అనే అపోహ ఉంది. థైరాయిడ్ ఉన్నప్పటికీ.. మందులు వాడుతుంటే.. గర్భధారణ, కాన్పులో కూడా సమస్య ఉండదు. అయితే దీన్ని లైట్ తీసుకోవడానికి లేదు. థైరాయిడ్ ఉందని తెలిస్తే.. వైద్యుల సలహా లేకుండా సొంత నిర్ణయాలు తీసుకోకూడదు. పీరియడ్స్ సక్రమంగా రాకపోవడం అనేది థైరాయిడ్ ప్రధాన సింటమ్. మెడ దగ్గర సీతాకోక చిలుక రూపంలో ఓ గ్రంథి ఉంటుంది. దాన్నే థైరాయిడ్ గ్రంథి అంటారు. హార్ట్, బ్రెయిన్, మజిల్ వంటివి సక్రమంగా పనిచేసేలా ఈ గ్రంథి హార్మోన్స్ రిలీజ్ చేస్తూ ఉంటుంది. అలానే బాడీ టెంపరేచర్, గుండె కొట్టుకునే వేగాన్ని థైరాయిడ్ గ్రంథి నియంత్రిస్తూ ఉంటుంది. మన బాడీలో జీవక్రియల కోసం అవసరమైన హార్మోన్స్ రిలీజ్ చేస్తుంది. ఈ గ్రంథి అవరసమైన హార్మోన్స్ రిలీజ్ చేయకపోతే.. ఆ పరిస్థితిని హైపోథైరాయిడిజమ్ అంటారు. అవసరానికి మించి హార్మోన్లు రిలీజ్ చేస్తే హైపర్‌థైరాయిడిజమ్‌గా అభివర్ణిస్తారు. థైరాయిడ్ సమస్య ఉన్నవాళ్లు ప్రెగ్నెంట్ అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. థైరాయిడ్ ఉంటే.. అబార్షన్ అయ్యే చాన్సులు ఎక్కువగా ఉన్నాయి. అంతేకాకుండా శిశువు ఎదుగుదలపై కూడా ప్రభావం ఉంటుంది. అందుకే ఎప్పుడూ వైద్యులతో సంప్రదిస్తూ ఉండాలి. మీకు థైరాయిడ్ ఉంటే.. పుట్టిన వెంటనే పిల్లలకు థైరాయిడ్ టెస్టు చేయించాలి. కొందరికి పుట్టుకతోనే సమస్య వస్తుంది. ముందుగా గుర్తించకపోతే పిల్లలకు పలు రకాలు సమస్యలు వస్తాయి. థైరాయిడ్ సమస్య వల్ల కొందరికి జుట్టు ఊడిపోతుంది. మరికొందరు బరువు పెరుగుతారు. చర్మం డ్రై అవుతూ ఉంటుంది. లైఫ్ స్టైల్ ఛేంజస్ చేసి.. వ్యాయామం చేస్తూ.. మందులు తీసుకోవడం వల్ల థైరాయిడ్ సమస్య అదుపులో ఉంటుంది. డాక్టర్ల సలహా లేకుండా థైరాయిడ్ మాత్రలు మానవద్దు.



## బిజినెస్

# 2026 కల్లా ఏఐతో ఉద్యోగావకాశాలు



భారతదేశంలోని ప్రతి వ్యక్తి, సంస్థకు సాధికారత కల్పించాలనేది మైక్రోసాఫ్ట్ లక్ష్యమని చెప్పిన సీఈవో సత్య నాదెళ్ల .. భవిష్యత్‌లో ఏఐ నిపుణుల అవసరం పెద్ద సంఖ్యలో ఏర్పడుతుందన్నారు. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంలో భారతీయ నిపుణులు ముందుంటారని, 2026 కల్లా ఏఐతో ఆదేశంలో అనేక ఉద్యోగావకాశాలు రానున్నాయి. మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సిఇఒ సత్య నాదెళ్ల బుధవారం దేశంలో అనేక ూ× భాగస్వామ్యాలను ప్రకటించారు. ఇందులో 5 లక్షల మందికి నైపుణ్యం కల్పించడానికి ప్రభుత్వానికి చెందిన 'ఇండియా ూ× మిషన్'తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. డిజిటల్ ఇండియా కార్పొరేషన్‌కు చెందిన ఒక విభాగం అయిన ఇండియా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×)తో అవగాహన ఒప్పందం, ూ×ని కొత్త ఆవిష్కరణలకు, దేశవ్యాప్తంగా వృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎంఓయూలో భాగంగా మైక్రోసాఫ్ట్, ఇండియా ూ× కలిసి 2026 నాటికి విద్యార్థులు, అధ్యాపకులు, డెవలపర్‌లు, ప్రభుత్వ అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలతో సహా 500,000 మందికి వ్యక్తులకు నైపుణ్యాన్నిఅందించనున్నారు. అలాగే 2030 నాటికి 10 మిలియన్ల మందికి ఏఐ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఎన్నడూ లేని విధంగా 3 బిలియన్ డాలర్లును పెట్టుబడిగా పెడుతున్నందుకు సంతోషిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ పెట్టుబడి భారత్‌లో ఏఐ ఆవిష్కరణలకు ఊతం ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ ప్రాంతీయ విస్తరణకు పెద్దపీట వేస్తోందన్నారు. దేశంలో 3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టడం సంతోషంగా ఉందని, దేశంలోని నలుమూలలా ూ×, క్లౌడ్ విస్తరణ కార్యక్రమాలు చేపడుతున్నామని, 20 వేలమందిని ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దే ప్రయత్నాలు గతంలోనే ప్రకటించామన్నారు. చిన్న నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కూడా ఏఐ స్కిల్స్?పై శిక్షణ ఇస్తామని, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంలో భారతీయ నిపుణులు ముందు వరుసలో ఉంటారన్నారు. ఏఐ ఆవిష్కరణలలో భారత్ పురోగమిస్తోందని సత్య నాదెళ్ల అబిప్రాయపడ్డారు. ఇండియా ూ× మిషన్ ప్రయోజనాలను దేశంలోని ప్రతి మూలకు విస్తరించడానికి, సాంకేతికత, వనరులకు యాక్సెస్ చేయడానికి ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి మేము సంతోషిస్తున్నామని మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ చందోక్ అన్నారు. భారతదేశంలోని ప్రతి వ్యక్తి, సంస్థకు సాధికారత కల్పించాలనేది మైక్రోసాఫ్ట్ లక్ష్యమని చెప్పిన సత్య నాదెళ్ల .. భవిష్యత్‌లో ఏఐ నిపుణుల అవసరం పెద్ద సంఖ్యలో ఏర్పడుతుందన్నారు. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంలో భారతీయ నిపుణులు ముందుంటారని, అందుకే, 2025 నాటికి 2 మిలియన్ల మందిని ఏఐ నిపుణులగా తీర్చిదిద్దే ఉద్దేశంతో గతంలో 'అడ్వాంటేజ్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.

### మళ్లీ పెరిగిన బంగారం ధరలు



మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. అయితే, బులియన్ మార్కెట్‌లో ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు పెరుగుతూనే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. అయితే, బులియన్ మార్కెట్‌లో ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు భగ్గుమంటున్నాయి.. కొత్త ఏడాది ప్రారంభంలో కూడా ధరలు చుక్కలు చూపిస్తుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.. తాజాగా, గోల్డ్ ధర స్వల్పంగా పెరగగా.. సిల్వర్ ధర తగ్గింది. గురువారం (09 జనవరి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.72,260, 24 క్యారెట్ల పసిడి ధర రూ.78,830 గా ఉంది. వెండి కిలో ధర రూ.92,400 లుగా ఉంది.

### మార్కెట్‌లోకి షావోమీ రెడ్‌మీ 14సి 5జి



ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ కంపెనీ షావోమి కొత్తగా రెడ్‌మీ 14సి 5జిని విడుదల చేసింది. బుధవారం హైదరాబాద్‌లో దీనిని ఆ కంపెనీ ప్రతినిధి సందీప్ శర్మ ఆవిష్కరించారు. ఈ స్మార్ట్‌ఫోన్‌ను జనవరి 10న ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో ఉంచనున్నామని చెప్పారు. భారత్‌లో 5జీ స్మార్ట్‌ఫోన్ల వినియోగం వేగంగా పెరుగుతున్నప్పటికీ ఇప్పటివరకూ కేవలం 16 శాతం మంది వినియోగదారులు మాత్రమే 5జి ఫోన్లు కలిగి ఉన్నారని తెలిపారు. ఈ విభాగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 ఎంపి ఏఐ-డ్యుయల్ కెమెరాతో పాటు 8 ఎంపీ సెల్ఫీ కెమెరాతో అందుబాటులోకి తెచ్చామన్నారు. 4జిబి ర్యామ్, 64జిబి స్టోరేజీ కలిగగిన ప్రాథమిక మోడల్ ధరను రూ.9,999గా, 6 జిబి మెమరీ, 128జిబి స్టోరేజీ ఉన్న ఫోన్ ధరను రూ.11,999గా నిర్ణయించామన్నారు.

# ఖాతాదారులకు గుడ్ న్యూస్ చెప్పిన హెచ్‌డీఎఫ్‌సీ




ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఖర్చులు, అవసరాల నేపథ్యంలో అప్పు తీసుకోవడం అనేది పరిపాటిగా మారింది. ముఖ్యంగా వాహనాల కొనుగోలు కోసం రుణాలతో పాటు ఇల్లు కట్టుకోవడానికి, ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి వివిధ రుణాలను బ్యాంకులు అందిస్తూ ఉంటాయి. అయితే తాజాగా ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ తన ఖాతాదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. కొన్ని రుణాలపై వడ్డీ రేటు తగ్గింపును ప్రకటించింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎంపిక చేసిన లోన్ కాలపరిమితి కోసం తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేట్ (ఎంసీఎల్ఆర్)లో 5 బేసిస్ పాయింట్ల (బీపీఎస్) వరకు తగ్గింపును ప్రకటించింది. జనవరి 7, 2025 నుంచిఈ సవరించిన రేట్లు అమల్లోకి వచ్చాయి. ఈ తాజాగా తగ్గింపు రుణంపై వడ్డీ అనేది 9.15 శాతం నుంచి 9.45 శాతం మధ్య ఉంటాయి. ఎంసీఎల్ఆర్‌లో ఈ తగ్గింపు రుణగ్రహీతలకు వారి రుణాలపై వడ్డీ రేట్లను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎంసీఎల్ఆర్‌తో అనుసంధానించిన వ్యక్తిగత, వ్యాపార రుణాల వంటి ఫ్లోటింగ్ రేటు రుణాలపై ఈఎంఐ కూడా తగ్గుతాయని స్పష్టం చేస్తున్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్‌ని 9.20 శాతం నుంచి 5 బీపీఎస్ తగ్గించి 9.15 శాతానికి సవరించింది. అయితే ఒక నెల, మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేట్లు వరుసగా 9.20 శాతం నుంచి 9.30 శాతంగా ఉన్నాయి. ఆరు నెలలు, ఒక సంవత్సరం, మూడు సంవత్సరాల ఎంసీఎల్ఆర్ రేట్లు ఒక్కొక్కటి 5 బీపీఎస్ తగ్గించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎంసీఎల్ఆర్‌తో పాటు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బెంచ్ మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు (పీఎల్ఆర్) సంవత్సరానికి 17.95 శాతంగా ఉంది. నిర్దిష్ట రుణాలకు వర్తించే బేస్ రేటు 9.45 శాతానికి సెట్ చేశారు. అలాగే గృహ రుణాల కోసం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేట్ (ఈబీఎల్ఆర్)ని అనుసరిస్తుంది. ఇది పాలసీ రెపో రేటుతో అనుసంధానించి ఉంటుంది. ప్రస్తుత రెపో రేటు 6.50 శాతంగా ఉంది. అడ్జస్టబుల్ రేట్ హెరీమ్ లోన్స్ (ఏఆర్‌హెచ్ఎల్) వడ్డీ రేట్లు లోన్ వ్యవధిలో మారుతూ ఉంటాయి. బ్యాంకులు కొంత మందికి ప్రత్యేక గృహ రుణ రేట్లను ఆఫర్ చేస్తూ ఉంటారు. వీరికి రెపో రేటుతో పాటు 2.25 శాతం నుంచి 3.15 శాతం అదనపు మార్జిన్ ఆధారంగా వడ్డీ రేట్లను 8.75 శాతం నుంచి 9.65 శాతం మధ్య వడ్డీ రేటు ఉంటుందని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రతినిధులు చెబుతున్నారు. ఎంసీఎల్ఆర్ అనేది ఒక నిర్దిష్ట రుణానికి ఆర్థిక సంస్థ విధించే కనీస వడ్డీ రేటు అని అర్థం.

## స్పోర్ట్స్


# స్టార్ పేసర్ మహ్మద్ షమీ జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడా..?

భారత క్రికెట్ ప్రేమికులు త్వరలో ఒక శుభవార్త వినే ఛాన్స్ ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు టీమిండియా పేసర్ మహ్మద్ షమీ జట్టుకు అందుబాటులోకి వస్తాడని తెలుస్తోంది. 2023 నవంబర్‌లో ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ తర్వాత కుడి కాలు మడమకు గాయం కారణంగా షమీ జట్టుకు దూరమయ్యాడు. ఇప్పుడు ఇంగ్లండ్‌తో సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 6 నుంచి భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో షమీ రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడనే వార్తలు జోరందుకున్నాయి. కుడి మడమకు శస్త్రచికిత్స చేయించుకున్న షమీని నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం నిశితంగా పరిశీలిస్తోందని తెలిసింది. మడమ గాయం నయమైనా, మోకాలిలో స్వల్ప వాపు ఉండటం వల్లే బోర్డర్-గావస్కర్ ట్రోఫీకి అతడ్ని ఎంపిక చేయలేదని టాక్. షమీ గాయం నుంచి పూర్తిగా కోలుకుంటే ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేసే జట్లలో అతడికి చోటు కల్పించే అవకాశం ఉంది. షమీ ఫిట్‌నెస్ పరిశీలించేందుకు ఆయనతో ఎల్లప్పుడూ జాతీయ క్రికెట్ అకాడమీకి చెందిన ఫిజియో లేదా ట్రైనర్ ఉంటున్నారట. రాజ్‌కోట్‌లో జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆడినప్పుడు కూడా షమీతో ఫిజియో వెళ్లారట.



ఇంగ్లండ్‌తో వన్డేలు, టీ20 సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి జట్లను ఎంపిక చేయడానికి జనవరి 12న బీసీసీఐ సెలక్షన్ కమిటీ సమావేశం కానుంది. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 2 వరకు ఇంగ్లండ్‌తో భారత్ 5 టీ20లు, 3 వన్డేలు ఆడనుంది. స్టార్ పేసర్ మహ్మద్ షమీ 417 రోజులుగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. వన్డే వరల్డ్?కప్ సందర్భంగా చీలమండకు గాయం కావడంతో లండన్ వెళ్లి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆ తర్వాత కోలుకొని ఫిట్‌నెస్ సాధించి దేశవాళీ క్రికెట్ ఆడటం మొదలుపెట్టాడు. నిజానికి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి షమీని ఎంపిక చేయాలని సెలక్టర్లు భావించారు. కానీ మోకాలిలో వాపు రావడంవల్ల పక్కన పెట్టాల్సి వచ్చింది. ఆ తర్వాత క్రమంగా కోలుకోవడంవల్ల త్వరలో జరగబోయే ఇంగ్లండ్?సిరీస్‌కు, ఛాంపియన్స్ ట్రోఫీకి షమీని సెలక్టర్లు పరిగణలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

### స్టేడియాల పునరుద్ధరణ పనులపై ఐసీసీ నిఘా..!



వచ్చే నెలల్ ఛాంపియన్స్ ట్రోఫీలోని మ్యాచులకు ముందు టీమిండియా దుబాయిలో ప్రాక్టీస్ మ్యాచులు ఆడనున్నది. ప్రస్తుతం ఐసీసీ ప్రాక్టీస్ మ్యాచులకు సంబంధించిన షెడ్యూల్‌తో పాటు నాలుగు వేదికల్లో సదుపాయాల కల్పనపై పని చేస్తున్నది. అదే సమయంలో పాకిస్థాన్‌లో మూడు స్టేడియాల్లో జరుగుతున్న పునర్నిర్మాణ పనులపై ఐసీసీ నిఘా వేసింది. పలు మీడియా నివేదికల ప్రకారం.. ప్రస్తుతం స్టేడియాల పునర్నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. చాంపియన్స్ ట్రోఫీ వరకు పనులు పూర్తయ్యేది అనుమానమేనని పలు నివేదికలు పేర్కొన్నాయి. ఐసీసీ సభ్య బృందం ఇప్పటి వరకు స్టేడియం పునర్నిర్మాణ పనులపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఐసీసీ ఈవెంట్ కోసం కరాచీ, లాహెూర్, రావల్పిండిలో పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 1996 ప్రపంచ కప్ తర్వాత పాక్‌లో కీలకమైన టోర్నమెంట్‌ను నిర్వహిస్తుండడం ఇదే తొలిసారి. అయితే, ఈ టోర్నీ సైతం హైబ్రిడ్ మోడల్‌లో జరుగుతున్నది. టీమిండియా మ్యాచులు దుబాయి వేదికగా ఆడనున్నది. అయితే, స్టేడియాల పునర్నిర్మాణ పనులపై వస్తున్న వార్తలను పీసీబీ తోసిపుచ్చింది. చాంపియన్స్ ట్రోఫీకి సన్నాహాలు జోరుగానే సాగుతున్నాయని పేర్కొంది. లాహెూర్‌లోని గడాఫీ స్టేడియం, కరాచీలోని నేషనల్ బ్యాంక్ స్టేడియం పునరుద్ధరణ పనులు గడువుకు ముందే పూర్తవుతాయని చెప్పింది. గడాఫీ స్టేడియంలో కొత్త కుర్చీలు ఏర్పాటు చేస్తున్నారని.. దాంతో సీటింగ్ సామర్థ్యం 35000 వేలకు పెరుగుతుంది, 480 ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పింది. స్టేడియంలో పునర్నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత.. జనవరి చివరి వారంలో స్టేడియం ప్రారంభించనున్నట్లు పేర్కొంది. కరాచీ స్టేడియంలో 350 ఎల్ఈడీ లైట్లు.. రెండు భారీ స్క్రీన్స్ ఏర్పాటు చేయడంతో పాటు 5వేలు అదనంగా సీటింగ్ సామర్థ్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రావల్పిండి స్టేడియంలోనూ ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయని చెప్పారు. చాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి మొదలుకానున్నది. ఇందులో ఎనిమిది జట్లు పాల్గొననుండగా.. రెండు గ్రూపులుగా విభజించారు. లీగ్ దశలో 12 మ్యాచులు ఉంటాయి. ఆ తర్వాత సెమీ ఫైనల్స్, ఫైనల్ ఉంటుంది. భారత్‌లో తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో ఆడుతుంది. ఇక దాయాది పాకిస్థాన్‌తో 23న తలపడనున్నది. భారత్ ఫైనల్‌కు చేరుకుంటే.. టైటిల్ మ్యాచ్ సైతం దుబాయిలోనే ఉంటుంది.

# శ్రీలంక పర్యటనకు ఆస్ట్రేలియా జట్టు.. కెప్టెన్‌గా స్టీవ్ స్మిత్

శ్రీలంక పర్యటన కోసం ఆస్ట్రేలియా గురువారం జట్టును ప్రకటించింది. శ్రీలంక పర్యటనలో ఆస్ట్రేలియా రెండు టెస్టులు ఆడనున్నది. ఈ రెండు మ్యాచులు గాలే స్టేడియంలోనే జరుగనున్నాయి. లంకలోని పిచ్‌లను దృష్టిలోపెట్టుకొని క్రికెట్ ఆస్ట్రేలియా ముగ్గురు స్పెషలిస్ట్ స్పిన్నర్లకు అవకాశం కల్పించింది. ఆసిస్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌కు లంక సిరీస్‌కు విశ్రాంతినివ్వగా.. స్టీవ్ స్మిత్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. దాదాపు 22 నెలల తర్వాత టెస్టుల్లో మళ్లీ కెప్టెన్‌గా వ్యవహరించబోతున్నాడు. చివరిసారిగా 2023 మార్చిలో ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా పని చేశాడు. భారత్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో మూడో టెస్ట్ తర్వాత ఉద్వాసనకు గురైన నాథన్ మెక్‌స్వీనికి మళ్లీ చోటు కల్పించింది. ఆస్ట్రేలియా ఇప్పటికే ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకుంది. జూన్ 11 నుంచి లార్డ్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగే ఫైనల్‌లో ఆస్ట్రేలియా తలపడనున్నది.

**యువ ఆటగాళ్లకు ఛాన్స్..**

ప్రస్తుత కెప్టెన్ కమ్మిన్స్ కొడుకు పుట్టడంతో స్మిత్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఆస్ట్రేలియా యువ ఆటగాడికి శ్రీలంక పర్యటనకు ఎంపిక చేసింది. 21 ఏళ్ల కూపర్ కొన్నోలీని ఎంపిక చేసింది. 16 మంది సభ్యుల జట్టులో ఏడుగురు స్పెషలిస్ట్, పార్ట్-టైమ్ స్పిన్ బౌలర్లు ఉన్నారు. ఎడమచేతి వాటం ఆల్ రౌండర్ కొన్నోలీ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించాడు. తొలిసారిగా టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నాడు. స్పిన్నర్ నాథన్ లియాన్‌కు తోడుగా టాడ్ మర్ఫీ, మాథ్యూ కుహ్నెమాన్‌ను సైతం ఎంపిక చేసింది. స్కాట్ బోలాండ్, మిచెల్ స్టార్క్ ఫాస్ట్‌బౌలింగ్ భారాన్ని మోయనున్నారు. సీన్ అబాట్, బ్యూ వెబ్‌స్టర్ రూపంలో ఇద్దరు పేస్ బౌలింగ్ వేయగలిగిన ఆల్ రౌండర్లు ఉన్నారు. జోష్ ఇంగ్లిస్, అలెక్స్ కారీ కీపింగ్ చేయనున్నారు. భారత్‌తో జరిగిన సిరీస్‌లో రాణించిన శామ్ కాన్‌స్టాస్‌కు సైతం చోటు దక్కింది. శ్రీలంక పర్యటనలో రెండు టెస్టులతో పాటు ఒక వన్డే సైతం ఆడుతుంది. ఆ తర్వాత చాంపియన్స్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా వెళ్లనున్నది. శ్రీలంక జట్టు ఐసీసీ ఈవెంట్‌కు అర్హత సాధించలేకపోయింది.






**శ్రీలంక పర్యటనకు ఆస్ట్రేలియా జట్టు**

స్టీవ్ స్మిత్ (కెప్టెన్), సీన్ అబాట్, స్కాట్ బోలాండ్, అలెక్స్ కారీ, కూపర్ కొన్నోలీ, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, శామ్ కాన్‌స్టాస్, మాట్ కుహ్నెమాన్, మార్నస్ లాబుస్‌చగ్నే, నాథన్ లియాన్, నాథన్ మెక్‌స్వీనీ, టాడ్ మర్ఫీ, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్.

## శ్రద్ధాకపూర్ న్యూ హెయిర్ కట్

## కొత్త లుక్ స్పెషలేంటో?

తెలుగులో సూపర్ క్రేజ్‌తోపాటు మంచి ఫ్యాన్ బేస్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ నటి శ్రద్ధాకపూర్ ప్రభాస్‌తో కలిసి నటించిన సాహెూ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. శ్రద్ధాకపూర్ ఓ వైపు గ్లామరస్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటుంది. గతేడాది స్త్రీ 2 సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ భామ నెట్టింట ఎంత చురుకుగా ఉంటుందో తెలిసిందే. తాజాగా శ్రద్ధాకపూర్ న్యూ హెయిర్ కట్ చేయించుకుంది. సెలూన్‌లో హెయిర్ స్టైల్ సెట్ చేయించుకున్న తర్వాత సెల్ఫీ దిగింది శ్రద్ధాకపూర్ . కొత్త సంవత్సరం.. కొత్త జుట్టు.. అంటూ న్యూ హెయిర్ స్టైల్‌కు క్యాప్షన్ ఇచ్చింది. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ శ్రద్ధాకపూర్ ఇలా కొత్త హెయిర్ స్టైల్ చేయించుకోవడం వెనుక సీక్రెట్ ఏమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్. స్త్రీ 2 తర్వాత శ్రద్ధాకపూర్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.



## ఆషిఖి3పై ఎక్జయిటింగ్‌గా యానిమల్ బ్యూటీ తృప్తి డిమ్రి



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఆల్ టైమ్ ఎవర్‌గ్రీన్ ఫేవరేట్ సినిమాలు కొన్నుంటాయి. ఆ జాబితాలో టాప్‌లో ఉంటుంది ఆషిఖి ఈ ఫ్రాంచైజీలో ఇప్పటికే ఆషిఖి 2 కూడా వచ్చిందని తెలిసిందే. అయితే ఇప్పుడిక ఆషిఖి3 టైం కూడా వచ్చేసింది. కార్తీక్ ఆర్యన్ హీరోగా ఈ సినిమా రాబోతున్నట్టు బీటౌన్ సర్కిల్ టాక్. కాగా ఈ సినిమాలో యానిమల్ హీరోయిన్ తృప్తి డిమ్రిని ఫీ మేల్ లీడ్ రోల్‌లో తీసుకోబోతున్నారని వార్తలు  ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. ఈ సినిమాకు తృప్తి డిమ్రి సెటవదని భావిస్తున్న మేకర్స్ మరో భామను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారని బీటౌన్ సర్కిల్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి.

తాజా కథనాల ప్రకారం తృప్తి డిమ్రి ఈ ప్రాజెక్టు పట్ల ఎక్జయిటింగ్‌గా ఉన్నప్పటికీ.. మేకర్స్ మాత్రం ఈ భామ స్థానంలో కొత్తమ్మాయిని తీసుకోవాలని అనుకుంటున్నారని ఇన్‌సైడ్ టాక్. మరి మేకర్స్ రాబోయే రోజుల్లో దీనిపై ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. భూల్ భూలయ్యా 3 సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్నాడు కార్తీక్ ఆర్యన్. మరి ఈ క్రేజీ సినిమాపై రానున్న రోజుల్లో ఏదైనా స్పష్టత వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. యానిమల్ బ్యూటీ బాలీవుడ్ లెజెండరీ హీరోయిన్ మాధురీ దీక్షిత్‌తో సినిమా చేసేందుకు సైన్ చేసిందని బీటౌన్ సర్కిల్ సమాచారం. ఈ చిత్రాన్ని జల్సా అండ్ తుమ్హారీ సులు ఫేం విక్రమ్ మల్హోత్రా డైరెక్ట్ చేయబోతుండగా.. మరిన్ని వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది.

## సోషల్ మీడియాలో వేధింపులు..

## సైబర్ క్రైమ్‌ను ఆశ్రయించిన మరో నటి



సోషల్ మీడియా ద్వారా వేధింపులు పెరిగిపోతున్నాయి. సామాన్యులతోపాటు పలువురు సెలబ్రిటీలు కూడా లైంగిక వేధింపులకు గురవుతున్నారు. మొన్నటికి మొన్న మలయాళీ బ్యూటీ హనీరోజ్.. సోషల్ మీడియా ద్వారా తనను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో నటికి కూడా అదే పరిస్థితి ఎదురైంది. కథానాయిక నిధి అగర్వాల్  సోషల్ మీడియాలో వేధింపులు ఎదుర్కొంది. ఈ విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సోషల్ మీడియా ద్వారా తనను ఇబ్బందికి గురిచేస్తూ, వేధిస్తున్నాడంటూ ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాదు తనను చంపేస్తానంటూ బెదిరింపు కామెంట్స్  పెడుతున్నట్లు తెలిపింది. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరింది. నటి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, నిధి అగర్వాల్ ప్రస్తుతం రెండు భారీ ప్రాజెక్ట్స్ చేస్తోంది. ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పాన్ ఇండియా చిత్రాల్లో మెరిసేందుకు సిద్ధమైంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో 'హరిహర వీరమల్లు', పాన్ ఇండియా స్టార్ ప్రభాస్  సాబ్' (%=ఖయిు ౹ఖుఎ%)లో నటిస్తోంది. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. ఇక ఈ రెండు చిత్రాలతోపాటు తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తోంది ఈ ఇస్మార్ట్ భామ



## బ్యాక్ టు యాక్షన్ మూడ్

## కార్ రేసింగ్ టీంతో అజిత్‌కుమార్.. !

దుబాయ్ కార్ రేసింగ్‌లో కోలీవుడ్ స్టార్ యాక్టర్ అజిత్‌కుమార్ భారీ ప్రమాదం నుంచి బయటపడ్డ సంగతి తెలిసిందే. దుబాయ్‌లో రేసింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా అజిత్ కారు ట్రాక్‌ను ఢీకొట్టింది. అయితే అప్రమత్తమైన అజిత్‌కుమార్ వెంటనే కారును కంట్రోల్ చేయడంతో పెను ప్రమాదం తప్పింది.. స్వల్ప గాయాలతో కారులో నుంచి బయటపడ్డాడు అజిత్ కుమార్. అయితే అజిత్ కుమార్ అభిమానుల్లో జోష్ నింపే వార్త ఒకటి ఫొటోల రూపంలో బయటకు వచ్చింది. అజిత్‌కుమార్ రేసింగ్ టీంతో కలిసి ఫొటోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. అజిత్‌కుమార్ రేసింగ్ గురించి అతని మేనేజర్ సురేశ్ చంద్ర మాట్లాడుతూ..ఈ శనివారం జరగనున్న ఎండ్యూరెన్స్ రేసులో పాల్గొనే నలుగురు డ్రైవర్లలో మిస్టర్ అజిత్ ఒకరు. ఆయన వరుసగా నాలుగు గంటలు డ్రైవింగ్ ప్రాక్టీస్ చేశారు. చివరగా దాదాపు 3-3.5 గంటలు డ్రైవింగ్ చేశాడు. అయితే కొంచెం దృశ్యమానత (విజిబులిటి)లో నెలకొన్న సమస్య కారణంగా జరిగిన ప్రమాదంలో కారు దెబ్బతిన్నది. అయితే ఆయనకు ఏం కాలేదు. అంబులెన్స్ స్పాట్‌కు చేరుకుంది. అజిత్ కారులో నుంచి బయటకు వచ్చి.. దగ్గరలో ఉన్న గ్రిడ్‌కు వెళ్లారు. వైద్యులు ఆయన ఆరోగ్యాన్ని పరిశీలించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆయన నెక్ట్స్ ప్రాక్టీస్ సెషన్‌లో భాగంగా నేటి నుంచి యాక్షన్‌లోకి దిగుతారని చెప్పాడు. ఈ నేపథ్యంలో తాజా ఫొటోలు చూసిన అభిమానులు అజిత్‌కుమార్ యాక్షన్ మూడ్‌లోకి వచ్చేశాడంటూ సంబురాలు చేసుకుంటున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com